# మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి

**- మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి**

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి వెల్లడించారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో 2025-26 సంవత్సరం బడ్జెట్ అంచనాలకు సంబంధించి కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ప్రజలకు రోడ్లు, మంచినీరు, డ్రైనేజిలు, వీధిదీపాలు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు సమకూర్చినట్లు తెలిపారు. 2024-25లో బడ్జెట్ కన్నా ఈ సారి అంచనాలను పెంపుదల చేశామన్నారు. అంచనాల ప్రకారం ప్రస్తుతం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఒక కోటి 25 లక్షల వెయ్యి 153 రూపాయలు ఉండగా, ముగింపు నిల్వ 2 కోట్ల ఒక లక్ష వెయ్యి 153 రూపాయలుగా ఉందని తెలిపారు. ఆదాయం కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 22 కోట్ల 35 లక్షల రూపాయలు రాగలదని అంచనా వేయగా, ఇందులో




21 కోట్ల 59 లక్షల రూపాయలు వ్యయం అవుతుందని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించి అంచనాలను రూపొందించామని తెలిపారు. మున్సిపాలిటీకి ఆదాయ వనరులు చేకూర్చే అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొని ఈ అంచనాల బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలిపారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ చిన్ని సత్యనారాయణ మాట్లాడుతూ సూళ్లూరుపేట బజారువీధిలో ట్రాఫిక్ నియంత్రణ సక్రమంగా లేదన్నారు. వినియోగదారులు బజారుకు వచ్చినప్పుడు రోడ్డుపై అడ్డంగా మోటార్‌బైక్‌లు, కార్లు పార్కింగ్ చేస్తున్నారని తెలిపారు. దీన్ని క్రమబద్దీకరించాలని సూచించారు. అలాగే జిఎన్‌టి రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య అందరి సహకారం తీసుకొని ఈ సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని చెప్పారు. అనంతరం అంచనాల బడ్జెట్‌ను మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించి తీర్మానం చేశారు.

తిరుపతి - చిత్తూరు



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త



# మొదటి ర్యాంకు...స్ఫూర్తితో పనిచేస్తాం

**-అందరి సహకారంతోనే భక్తులకు మెరుగైన సౌకర్యాలు -కాణిపాకం ఆలయ ఈఓ పెంచల కిషోర్**



ఈఓ పెంచల కిషోర్

కాణిపాకం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గత ఆరు నెలల క్రితం వరకు వివాదాలకు కేంద్ర బిందువుగా వున్న కాణిపాకం ఆలయం నేడు ఆలయాల్లో కల్పిస్తున్న వసతులు, దర్శనం త్వరితగతిన జరగడం, ప్రసాదాలను రుచికరంగా వుండడం అనే మూడు అంశాల్లో మొదటి ర్యాంకు సాధించి రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకే ఆదర్శంగా నిలిచింది. రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలో వున్న ఏడు ప్రధాన ఆలయాలకు వచ్చి దర్శనం చేసుకుంటున్న భక్తుల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా తెలుసుకుంటోంది. ఈసందర్భంగా ఆయా ఆలయాల వద్ద మౌలిక వసతులు, తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు రవాణా సదుపాయం తదితరాలపై ఒక ప్రశ్న, దర్శనం మీరు అనుకున్న సమయంలో జరిగిందా అని మరో ప్రశ్న, ప్రసాదం తాజాగా రుచిగా వుందా? అంలూ మూడు ప్రశ్నలకు భక్తుల నుండి అభిప్రాయాలను తీసుకుని ర్యాంకులను కేటాయిస్తు న్నారు. ఈమూడు ప్రశ్నలకు కలిపి మొత్తంగా కాణిపాకం ఆలయానికి మొదటి స్థానం దక్కింది. కాణిపాకం ఆలయానికి మొదటి స్థానం దక్కినట్లు తెలియడంతో దేవస్థానం అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ కాణిపాకం ఆలయానికి మొదటి ర్యాంకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈర్యాంకు తమలో మరింత బాధ్యత పెంచిందన్నారు. మొదటిర్యాంకు స్ఫూర్తితో భక్తులకు మరిన్ని మెరుగైన వసతి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది, ఉభయదారులు స్థానికుల సహకారంతో ఆలయానికి మొదటి ర్యాంకు వచ్చినట్లు తెలిపారు. దేవస్థానంలో మరింత మందిని శానిటేషన్ సిబ్బందిని నియమించుకుని 24 గంటలూ పరిశుభ్రంగా వుంచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తుల రద్దీ సమయాలు ఉదయం 12 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు అంత్రాలయ దర్శనం రద్దు అమలు చేస్తుండడం ద్వారా సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అనుకున్న సమయాలకు స్వామివారి సంతృప్తికర దర్శనం కల్పిస్తున్నట్లుప ఎంచల కిషోర్ తెలిపారు. దేవస్థానం అన్నదాన భవన్‌లో అందించే అన్న ప్రసాదాలను నిత్యం క్లోస్ మానిటరింగ్ ద్వారా నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. దీనితో పాటు స్వామివారి లడ్డూ ప్రసాదాలను నాణ్యతలో రాజీ పడకుండా తయారుచేసి భక్తులకు అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా భక్తుల సౌకర్యార్థం మాస్టర్‌ప్లాన్ అమలులో భాగంగా ఇటీవల నిర్మించిన వినాయకసదన్ 100 గదుల నిర్మాణ పూర్తి కావడంతో పర్నిచర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. గదుల్లో పర్నిచర్ ఏర్పాటు చేసిన వెంటనే ఆ గదులను భక్తులకు అందుబాటులోక ఇ తీసుకురావడం ద్వారా మరింత మందికి వసతి సౌకర్యం కలుగుతుందని పెంచల కిషోర్ తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు సౌకర్యాల కల్పన, స్వామివారి సంతృప్తికర దర్శనం లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఆయన తెలిపారు. కాణిపాకం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: గత ఆరు నెలల క్రితం వరకు వివాదాలకు కేంద్ర బిందువుగా వున్న కాణిపాకం ఆలయం నేడు ఆలయాల్లో కల్పిస్తున్న వసతులు, దర్శనం త్వరితగతిన జరగడం, ప్రసాదాలను రుచికరంగా వుండడం అనే మూడు అంశాల్లో మొదటి ర్యాంకు సాధించి రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాలకే ఆదర్శంగా నిలిచింది. రాష్ట్ర దేవాదాయశాఖ పరిధిలో వున్న ఏడు ప్రధాన ఆలయాలకు వచ్చి దర్శనం చేసుకుంటున్న భక్తుల అభిప్రాయాలను రాష్ట్ర ప్రభుత్వం ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా తెలుసుకుంటోంది. ఈసందర్భంగా ఆయా ఆలయాల వద్ద మౌలిక వసతులు, తాగునీరు, వ్యక్తిగత మరుగుదొడ్లు రవాణా సదుపాయం తదితరాలపై ఒక ప్రశ్న, దర్శనం మీరు అనుకున్న సమయంలో జరిగిందా అని మరో ప్రశ్న, ప్రసాదం తాజాగా రుచిగా వుందా? అంలూ మూడు ప్రశ్నలకు భక్తుల నుండి అభిప్రాయాలను తీసుకుని ర్యాంకులను కేటాయిస్తు న్నారు. ఈమూడు ప్రశ్నలకు కలిపి మొత్తంగా కాణిపాకం ఆలయానికి మొదటి స్థానం దక్కింది. కాణిపాకం ఆలయానికి మొదటి స్థానం దక్కినట్లు తెలియడంతో దేవస్థానం అధికారులు, సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈసందర భంగా ఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ కాణిపాకం ఆలయానికి మొదటి ర్యాంకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే ఈర్యాంకు తమలో మరింత బాధ్యత పెంచిందన్నారు. మొదటిర్యాంకు స్ఫూర్తితో భక్తులకు మరిన్ని మెరుగైన వసతి సౌకర్యాల కల్పనకు కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అధికారులు, సిబ్బంది, ఉభయదారులు స్థానికుల సహకారంతో ఆలయానికి మొదటి ర్యాంకు వచ్చినట్లు తెలిపారు. దేవస్థానంలో మరింత మందిని శానిటేషన్ సిబ్బందిని నియమించుకుని 24 గంటలూ పరిశుభ్రంగా వుంచేలా చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

భక్తజన సందోహంతో...

# భక్తకన్నప్ప ధ్వజారోహణం

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీకారం- అష్ట దిక్పాలకులకు ఆహ్వానం**



ధ్వజారోహణం జరుగుతున్న దృశ్యం

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త) శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం అంగరంగ వైభవంగా భక్తకన్నప్ప ధ్వజారోహణం జరిగింది. మొదటి పూజను భోళాశంకరుడు తనను మూఢ భక్తితో ఆరాధించి తన కళ్ళను సైతం ఇవ్వటానికి సిద్దపడ్డ భక్తుడు తిన్నడు అనే కన్నప్పకు అవకాశం కల్పించి భక్తుల పట్ల తన గుర్తింపుకు నిదర్శనంగా నిలిచారు. శుక్రవారం మధ్యాహ్నం ఆలయంలో భక్తకన్నప్పను ఎంతోచక్కగా సూరిగురుకుల్ అలంకరించగా బోయిలు మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో మోసుకుంటూ కొండపైకి వెళ్ళారు. కొండపై పురాతన కాలం నాటి భక్తకన్నప్ప గుడి వద్ద ప్రతిష్టించి ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ వరద గురుకుల్ కలశాన్ని ఏర్పాటు చేసి శాస్త్రోక్తంగా పూజలు జరిపారు. అక్కడ నుంచి పూజల్ని ధ్వజస్థంభం వద్దకు చేర్చారు. ఇక్కడ బలి ముద్దల్ని ఏర్పాటు చేశారు. వేదపండితులు అర్ధగిరి సారధ్యంలో నాలుగువేదాల్ని పఠిస్తుండగా ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పూజలు జరిపారు. ధ్వజస్థంభంపై దేవస్థానం సమర్పించిన వస్త్రాన్ని ఆధిరోహింపజేసి బ్రహ్మోత్స వాలకు



భక్తకన్నప్ప ఆలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకారం చుట్టారు. అనంతరం హారతులు ఆఖండ హారతులిచ్చారు. భక్తులు హర హర మహాదేవ శంభోశంకరా అంటూ నినాదాలు ఇస్తుండగా ధ్వజారోహణం జరిపారు.

**ఆలయంలో పూజలు:**

కొండపై వెలసిన భక్తకన్నప్ప విగ్రహానికి పూజలు అనంతరం కొండపై నుంచి దిక్పాలకులకు ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమాలకు విశేష సంఖ్యలో పట్టణానికి చెందిన వేలాది మహిళలు హాజరయ్యారు. అలాగే అతిథులు కూడా విశేష సంఖ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో శాసనసభ్యుని మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, మాజీ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కోలా.ఆనంద్, మాజీ మార్కెట్‌కమిటీ ఛైర్మన్ రంగినేని చెంచయ్యనాయుడు, పట్టణ అధ్యక్షుడు జి.విజయకుమార్ నాయుడు, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మిన్నల్‌రవి, మల్లీశ్వరమ్మ, సుమతి, ఆలయ ఇఓ బాపిరెడ్డి, డెప్యూటీ ఈఓ ఎన్ఆర్.కృష్ణారెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, ఉత్సవాల ఇన్‌చార్జి లోకేష్, ప్రోటోకాల్ ఇన్‌చార్జి నాగభూషణం, ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్‌గురుకుల్, అభిషేక గురుకుల్ వరదగురుకుల్, పౌరోహితులు అర్ధగిరిలు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సందర్భంగా మొదటి పూజలు అందుకున్న భక్తకన్నప్పపట్టణంలో ఊరేగింపు జరిపారు.

# ఉద్యోగస్తులు తప్పక సమయ పాలన : కలెక్టర్



బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ప్రభుత్వ విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు తప్పనిసరిగా సమయ పాలన పాటించాల్సిన బాధ్యత వుందని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యం-2 సచివాల యంను కలెక్టర్ సుమిత్‌కుమార్ తనిఖీ చేశారు. కలెక్టర్ సుమిత్‌కుమార్ వచ్చిన సమయానికి సచివాలయంలో గ్రామ కార్యదర్శి, మహిళ పోలీసు, ఇంజనీరింగ్ అసిసెంట్ ముగ్గురు మాత్రమే వున్నారు. మిగిలిన వారు కార్యాలయంలో లేనందున కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి ప్రభుత్వం నిర్ణయించిన సమయ పాలన తప్పక పాలించాల్సి వుందన్నారు. ఉదయం 10 గంటలకు కార్యాలయంకు వచ్చి తమ విధులను నిర్వహించి సాయంత్రం 5 గంటలకు తిరిగి వెళ్ళాల్సి వుంటుందన్నారు. ఈ మధ్య సమయంలో ఇతర ప్రభుత్వ విధులు నిర్వర్తించాల్సి వస్తే సంబంధిత అధికారుల దృష్టికి తెలిపి వెళ్ళాలన్నారు. బంగారుపాళ్యం మాజీ సర్పంచ్ ఎంబి కృష్ణమూర్తి కలెక్టర్‌ను కలిసి మురికి కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌కు కలెక్టర్ ఆదేశించారు. అలాగే పార్లమెంటు, జడ్పీ నిధుల నుండి మండలంలో 10 గ్రామీణ రోడ్డు పనులకు నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. రానున్న వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి లేకుండా గ్రామ కార్యదర్శులు పర్యవేక్షించాలని ఆదేశించారు. అనంతరం తహసిల్దారు కార్యాలయంలో విఆర్ఓలు, గ్రామ కార్యదర్శులతో కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు రాజేంద్రప్రసాద్, ఇన్‌చార్జీ ఎంపిడిఓ శ్రీధర్, ఇఓ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# కామధేను వాహనంపై కైలాసనాథుని కటాక్షం



కామధేను వాహనంపై కైలాసనాథుని కటాక్షం

నాగలాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: నాగలాపురం మండలం సురుటుపల్లిలో శ్రీ సర్వమంగళ సమేత పల్లికొండేశ్వర స్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నిత్య వాహన సేవలు అంగ రంగ వైభవంగా జరుగుతోంది. అందులో భాగంగా 4వ రోజు శుక్రవారం ఉదయం 5 గంటలకు యాగశాల పూజ, 10 గంటలకు శ్రీ పార్వతీ, పరమేశ్వరుల ఉత్సవ మూర్తులకు అభిషేకం, సాయంత్రం 4 గంటలకు యాగ శాల పూజ, పూర్ణాహుతి క్రతువులు ఆలయ ప్రధాన అర్చకులు కార్తీకేయ గురుకుల్ ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ శాస్త్రోక్తంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో స్వయంభు వెలసిన శ్రీ వాల్మీకేశ్వర స్వామికి, శ్రీ మరగదాంబిగా అమ్మవారికి, శ్రీ దాంపత్య దక్షిణామూర్తికి, శ్రీ పల్లికొండేశ్వర స్వామివార్లకు ప్రత్యేక అభిషేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించి సుందరంగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాయంత్రం 7 గంటలకు కామధేను వాహనంపై శ్రీ కైలాసనాథుని, పల్లకి వాహనంలో శ్రీ పార్వతీదేవిని అధిష్టించి పరిమళాలు వెదజల్లే పుష్పాలు, స్వర్ణ ఖచిత ఆభరణాలతో అందంగా అలంకరించి విశేష పూజలు చేసి వివిధ రకాల హారతులు సమర్పించారు. రాత్రి 8 గంటలకు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలు, కోలాట భజనలు బాణసంచా శబ్దాల నడుమ కామధేను వాహనంలో స్వామి, పల్లకిలో అమ్మవారు ఊరేగుతూ భక్తులను సమ్మోహనపరచారు. కామధేను సేవ ఉభయ దారుగా చెన్నైకి చెందిన రేవతి నరసింహులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. గ్రామోత్సవంలో కోలాట భజనలు, ఆలయ మండపంలో చిన్నారుల భరతనాట్యం ప్రదర్శన భక్తుల ను ఆకట్టుకుంది. ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్స వాలను పురస్కరించుకుని విద్యుద్దీ పాలంకరణలు, దేవతామూర్తుల విద్యుత్ కటౌట్లు దేదీప్య మానంగా వెలుగొందుతోంది. శివరాత్రి బ్రహ్మోత్సవ ఏర్పాట్లను ఆలయ ఈవో లత, సిబ్బంది పర్యవేక్షించారు.

కల్పవృక్ష వాహనంపై...

# మోక్షప్రదాతగా కళ్యాణ వెంకన్న



కామధేను వాహనంపై కైలాసనాథుని కటాక్షం

చంద్రగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: కల్పవృక్ష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రాజగోపాలస్వామి అలంకరణలో విహరిస్తూ భక్తులకు దర్శన మిచ్చారు. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా స్వామివారిని శుక్రవారం వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివారి ఉత్సవమూర్తులను మండ పానికి తీసుకు వచ్చారు. నాలుగవ రోజు ఉదయం స్వామివారు తన దేవేరులతో కలసి శ్రీరాజగోపాల స్వామివారి అలంకరణలో చంద్రకోలు, దండం ధరించి కల్పవృక్ష వాహనంపై ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు.

**సర్వభూపాల వాహనంపై రాజులకు రాజు రారాజు :**

రాజులకు రాజు రారాజు అయిన దేవదేవుడు శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారు శుక్రవారం రాత్రి విశ్వంలోని రాజులనే వాహనంగా చేసుకుని సర్వభూపాల వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి 8గంటలకు స్వామి వారు సర్వభూపాల వాహనంపై సమస్త రాజ లాంఛనాలతో తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. రాజులందరూ ఏకమై ఐకమత్యంతో భక్తిపూర్వక హృదయంతో శరణార్థులై తామే జగత్ కళ్యాణమూర్తియైన శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి వారు చక్రవర్తుల భుజస్కంధాలను సర్వభూపాల వాహనంగా చేసుకుని ఊరేగుతూ భక్తులను అనుగ్రహించారు. ఈ వాహన సేవలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, విద్యుత్ డిఈఈ భాస్కర్, సివిల్ డిఈఈ దామోదరం, ఏఈఓ ఎం.గోపినాధ్, విద్యుత్ ఏఈఈ బాలకృష్ణమూర్తి, సివిల్ ఏఈఈ చంద్రశేఖర్, సూపరింటెండెంట్లు వలిశెట్టి రమేష్‌బాబు, రాజ్‌కుమార్, పి.మునిబాలకుమార్, టెంపుల్ ఇన్ స్పెక్టర్ ద్వారక మునికుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా

**- 18 మంది చిన్నారులకు గాయాలు - ఒక్కక్షణం ముందు జరిగి ఉంటే అతిపెద్ద గండమే - రవాణా శాఖ నిర్లక్ష్యమే .. ప్రశ్నించిన బాధితులు - ఆసుపత్రుల వద్ద పిల్లల కుటుంబ సభ్యుల ఆందోళన**



బోడిలింగాలపాడు వద్ద స్కూలుబస్సు బోల్తాకొట్టిన దృశ్యం



ముళ్ల చెట్ల మధ్య పడిపోయిన బస్సులో పిల్లలు

తడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తడ మండలం బోడిలింగాలపాడు వద్ద శుక్రవారం ఉదయం సూళ్లూరుపేట వైపు వెళుతున్న ఒక ప్రముఖ సంస్థకు చెందిన ప్రైవేటు స్కూల్ బస్సు బోల్తా కొట్టింది. వరదయ్యపాలెం, చిలమత్తూరు, రాచకండ్రిగలలో కొంతమంది విద్యార్థులను ఎక్కించుకొని ఈ బస్సు డ్రైవర్ తడలో మిగిలిన వారిని ఎక్కించుకున్నారు. 35 మంది బడి పిల్లలు బస్సులో ఉన్న సమయాన డ్రైవర్ అలగా వినోద్‌కుమార్ ఒక్కడే సహాయకుడు కూడా లేకుండా బస్సును నడుపుతున్నాడు. బోడిలింగాల పాడు వద్ద కరిపేటికాల్వ బ్రిడ్జి ఉంది. అతివేగంగా డ్రైవర్ ఈ బస్సును నడుపుతున్నట్లు పిల్లలు చెప్తున్నారు. బ్రిడ్జి దాటిన వెంటనే ఈ బస్సు ఎడమవైపు పల్టీ కొట్టింది. అక్కడ పల్లపు ప్రాంతం కావడంతో డివైడర్లు ఉన్నాయి. ఈ డివైడర్లను ఢీకొన్న వెంటనే బస్సు ముందు రెండు టైర్లు ఊడి పోయినట్లు ప్రత్యక్షసాక్షులు తెలిపారు. దీనితో బస్సు పల్టీలు కొట్టింది. ఒక్క క్షణం ముందు కరిపేటికాల్వ బ్రిడ్జి నుంచి బస్సు ఎడమవైపు పడి ఉంటే నష్టం అపారంగా ఉండేదని పలువురు అంటున్నారు. కరిపేటి కాల్వలో ఇప్పటికీ నీళ్లున్నాయి. పైగా కాల్వకు జాతీయ రహదారికి మధ్యన లోతు ఎక్కువగా ఉంటుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో పిల్లలు గాయాలతో బయటపడ్డారు. ప్రమాదం గురించి తెలియగానే తడ నుంచి వారి కుటుంబసభ్యులు, బంధువులు హాహాకారాలు చేస్తూ బస్సు అద్దాలు పగులగొట్టి కొంతమంది పిల్లలను రక్షించారు. చేనిగుంట, తడకండ్రిగ, బోడిలింగాలపాడుల స్థానికులే కాకుండా ఆ సమయాన వివిధ పరిశ్రమలకు వెళుతున్న కార్మికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. గాయపడి బస్సులో నుంచి వెలుపలికి వచ్చిన 12 మంది చిన్నారులను 108 వాహనం ద్వారా సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. మరో ఆరుగురు పిల్లలను తడ ఓబుల్‌రెడ్డి ప్రభుత్వ వైద్యశాలలో చేర్చారు. ఈ సంఘటనకు రవాణాశాఖ అధికారుల నిర్లక్ష్యం కారణమని స్థానికులు ఆరోపించారు. ముఖ్యంగా ప్రముఖ సంస్థల వాహనాలను తనిఖీలు చేయడం రవాణా శాఖ వారు మరచిపోయారని తీవ్రంగా విమర్శించారు. పైగా దేశ వ్యాప్తంగా పేరున్న ప్రముఖ విద్యాలయ సంస్థ నాణ్యత లేని బస్సులను పిల్లల రవాణాకు ఉపయోగించడం, సహాయకుడు, క్లీనర్ కూడా లేకుండా డ్రైవరు ఒక్కరే వెళ్లి స్కూలు పిల్లలను తీసుకురావడాన్ని తప్పుబట్టారు. వీరందరికీ వైద్య ఖర్చులు భరించాలని ఆసుపత్రుల వద్ద విద్యార్థి సంఘాలతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు, బంధువులు స్కూలు యాజమాన్యాన్ని నిలదీశారు. ఆ సంస్థ ప్రతినిధి ఒకరు అక్కడికి వచ్చి పోలీసులు, అధికారులతో మాట్లాడారు. ప్రమాదానికి కారణాలను రెవెన్యూ అధికారులు కూడా జిల్లా అధికారులకు సమాచారం అందించారు. నాయుడుపేట డిఎస్పీ చెంచుబాబు, సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ, తడ ఎస్ఐ కొండప్పనాయుడు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకున్నారు.

# ఎస్సీ,ఎస్టీల ఆర్థిక ప్రగతి కోసం...జిల్లా డీవీఎంసీ కమిటి సమావేశం




తిరుపతి కలెక్టరేట్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తిరుపతి జిల్లాలోని ఎస్సీ, ఎస్టీల ఆర్థిక ప్రగతి కోసమే జిల్లాడీవీఎంసీ కమిటి సమావేశం ఒక వేదిక అయిందని కలెక్టర్,ఆ కమిటీ ఛైర్మన్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మానటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం, వారికి భరోసా కల్పించేలా ప్రభుత్వ పథకా లు బడుగు బలహీన వర్గాల అర్హులకు అందేలా, ఆర్థిక సామాజిక భద్రత, న్యాయం అందించేందుకు సమావేశ వేదిక ఈ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ అని తెలిపారు. మరమ్మతులకు నోచుకోని, పాతబడిన భవనాలను గుర్తించి వాటి స్థానాల్లో కొత్త భవనాల నిర్మాణాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల్లో నిజాయితీ ఉండాలని, ఎవరైనా వ్యక్తిగత అభిప్రాయాలు కక్ష్యలతో తప్పుడు కేసులు బనాయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర, డీఆర్వో నరసింహులు, ఆర్డీవోలు తిరుపతి, శ్రీకాళహస్తి, సూళ్ళూరుపేట రామ్మోహన్, భానుప్రకాష్‌రెడ్డి, కిరణ్మయి, జిల్లా సాంఘిక సంక్షేమ, సాధికార అధికారి విక్రమ్ కుమార్‌రెడ్డి, డీపీవో సుశీలాదేవి, డీఆర్‌డీఏ పీడీ శోభన్‌బాబు, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, డీఈవో కుమార్, తిరుపతి, పుత్తూరు, శ్రీ కాళహస్తి, గుడూరు, సూళ్ళూరుపేట డీఎస్పీలు, జిల్లా అధికారులు నూతనంగా ఎంపిక కాబడిన సంఘ నాయకులు ఎస్సీ, ఎస్టీ తెగలకు చెందిన సభ్యులు సరస్వతమ్మ, అరవ పార్వతమ్మ, యేసిపాక పెంచలయ్య, స్వచ్ఛంద సేవా సంస్థల నుండి వెంకటరమణ, సయ్యద్ తాజాద్దీన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

**- ఎపి మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్**



చిత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఎస్సీ కార్పొరేషన్‌లో బలోపేతం చేసి ఎస్సీలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయకుమార్ అన్నారు. చిత్తూరు టిటిడిసి సమావేశభవనంలో రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ విజయకుమార్, జిల్లా సాంఘీక సంక్షేమశాఖ అధికారి చెన్నయ్య, డైరెక్టర్లు బాలు, కుమారి, పి.యుగంధర్ పొన్నాలతో కలిసి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మాలల అభివృద్ధిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ బలోపేతం చేయడానికి అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డివిఎంసి సభ్యులు రాజ్‌కుమార్, మునస్వామి, రవి, ధనశేఖర్, వరలక్ష్మి, దళిత సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అతి పెద్ద రన్వేగా రేణిగుంట విమానాశ్రయం




రేణిగుంట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయం రన్వే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోనే అతిపెద్ద రన్వేగ పురోగతి చెంది విమానాలు రాకపోకలు సాగించడానికి అందుబాటులోకి వచ్చింది. ఇప్పటివరకు ఉన్న 2,285 మీటర్ల రన్వేను 143.15 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి 3,810 మీటర్లకు విస్తరించారు. అంతేకాకుండా లోపల అత్యధిక సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ అభివృద్ధి పనులు పూర్త య్యాయి. వీటికి సుమారు 13.01 కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టారు. రన్వే అన్ని హంగులతో విస్తరణకు దాదాపు 156.16 కోట్ల రూపాయలు నిధులు వినియోగించారు. రన్వే విస్తరణ వల్ల అంతర్జాతీయ విమానాలతో పాటు, బోయింగ్ విమానాలు ల్యాండ్ అయ్యే అవకాశాలు ఉండడమే కాక దాదాపు 200 ఎయిర్ క్రాఫ్ట్‌లు రాకపోకలు సాగించే సామర్థం కలిగింది. తిరుపతి (రేణిగుంట) విమానాశ్రయ రన్వే విస్తరణ వల్ల రాష్ట్రంలో విశాఖపట్నం, విజయవాడ విమానాశ్రయాల కన్నా పెద్ద రన్వే ఏర్పడినట్లు అయింది. రన్వే విస్తరణ కావడం శుభపరిణామం అని రేణిగుంట (తిరుపతి) అంతర్జాతీయ విమానాశ్రయ డైరెక్టర్ మన్నే శ్రీనివాస్ అన్నారు.

## రైతులు చిరుధాన్యాల సాగుపై మక్కువ చూపాలి

**కుప్పంరూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రైతులు చిరుధాన్యాల సాగుపై మక్కువ చూపాలని మండల వ్యవసాయాధికారి ఫయాజ్ బాషా కోరారు. జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా శుక్రవారం మండలంలోని నడి మూరులో రైతులకు చిరుధాన్యాల సాగుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు తక్కువ ఖర్చుతోనే అధిక లాభాలు పొందేందుకు చిరు ధాన్యాలు సాగు చేయాలన్నారు. చిరుధాన్యాలతో ఆరోగ్య ఉపయోగాలు, లభించే పోషకాలను వివరించారు. కార్యక్రమంలో ఎఇఒ ఔరంగ్, రైతులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## కార్పొరేషన్ రుణాలకు 24న ఇంటర్వ్యూలు

**శాంతిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకుల ద్వారా అందించే వివిధ కార్పొరేషన్ల రుణాలకు సంబంధించి ఈనెల 24వతేది మండల కార్యాలయంలో దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ పిఆర్ కుమార్ తెలిపారు. సప్తగిరి గ్రామీణ బ్యాంకు (శాంతిపురం, రాళ్లబూదుగూరు, విజలాపురం), ఎస్‌బిఐ ఆరిముత్తనపల్లి బ్రాంచ్‌ల పరిధిలో దరఖాస్తు చేసుకున్న వారు ఇంటర్వ్యూలకు ఉదయం పది గంటలనుంచి హాజరు కావాలన్నారు.

## మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

**కుప్పంరూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని నడిమూరులోని ఎపి మోడల్ స్కూల్‌లో ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 25వతేది నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ హరిణి తెలిపారు. ప్రవేశ పరీక్ష ఆధారంగా మరియు రూరల్స్ ఆఫ్ రిజర్వేషన్ల మేరకు సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. వివరాలకు 9182509166నెంబరును సంప్రదించాలని కోరారు.

## రైతుల్ని ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు : కంచర్ల

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** రాష్ట్రంలో టమోటా సాగు చేసిన రైతుల్ని ఆదుకునేందుకు సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. సిఎం ఆదేశాలతో మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ ద్వారా టమోటా ధరలు స్థిరీకరించేందుకు రైతులకు మద్దతు ధర ఇచ్చేందుకు వ్యవసాయ శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు ఉత్తర్వులు జారీ చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో టమోటా సేకరణ, రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. దీంతో ధరల హెచ్చుతగ్గులు ఎదుర్కొం టున్న రైతులకు ఎంతో ఉపశమనం కలుగుతుందన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలో నాఫెడ్, ఎన్‌సిసిఎఫ్ ద్వారా ధరలను నియంత్రించడంలో రైతులకు న్యాయమైన ఒప్పందాలు కలిగేలా చర్యలు ఉంటాయన్నారు. రైతులు, వ్యవసాయ సమాజం సంక్షేమం పట్ల ఎన్డీయే ప్రభుత్వం తమ నిబద్ధతను చూపుతోందన్నారు.



## కంగుందిలో కబడ్డీ పోటీలు

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని కంగుంది గ్రామంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26వతేది కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మొదటి బహుమతిగా 50వేలు, రెండోబహుమతిగా35వేలు, మూడోబహుమతిగా20వేలు, నాలుగోబహుమతిగా10వేలు, ఐదో బహుమతిగా 7వేలు అందించడం జరుగుతుందన్నారు. జట్లు ఎంట్రీఫీజుగా 2వేలు చెల్లించాల్సి ఉంటుం దన్నారు. వివరాలకు 9398710801, 960322 5844, 7013372809 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పుష్పపల్లకి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే

***వి.కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*** వి.కోట పట్టణంలో వెలసిన శ్రీ వీరాంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం పలమనేరు ఎమ్మెల్యే అమర నాథరెడ్డి స్వామివారి పుష్పపల్లకి సేవకు హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంత రం ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి ఛైర్మన్ రామచంద్ర నాయుడు, మండల టిడిపి అధ్యక్షుడు రంగనాథ్, నేతలు రాంబాబు, ధీరజ్ పాల్గొన్నారు.



## నేటి నుంచి భక్తుల సేవలకు స్వస్తి...

***(ప్రభాతవార్త-శ్రీకాళహస్తి)*** మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం, పాలాభిషేకం, పచ్చకర్పూరాభిషేకంలకు భక్తుల భాగస్వామ్యానికి స్వస్తి చెబుతారు. ఈ సేవల్ని ఆలయమే నిర్వహిస్తోంది. సాధారణంగా బ్రహ్మోత్సవాల్లో రెండు వేళల్లో స్వామి అమ్మవార్లు పుర ప్రదర్శనకు వస్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు-కేతు దోష నివారణ పూజలు మాత్రం యథాతథంగా కొనసాగుతాయని ఇఒ బాపిరెడ్డి వివరించారు. ఈ పూజలు ఉదయం 7 గంటల నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు నిర్ణీత సమయాల్లో నిర్వహించబడుతోంది.



## కార్పొరేషన్ రుణాలకు పోటెత్తిన యువత!

**పెద్దపంజాణి ఫిబ్రవరి21, ప్రభాతవార్త:** రాష్ట్రప్రభుత్వం వివిధకార్పొరేషన్లద్వారా బ్యాంకులనుంచి అందించే స్వయంఉపాధి రుణాలకు సంబంధించి ధరఖాస్తు చేసుకున్న యువత ఇంటర్వూలకు పోటెత్తారు. శుక్రవారం స్థానికమండల కార్యాలయంలో ఆయా బ్యాంకులకు సంబంధించి బ్యాంకుఅధికారులు ఎంపిడిఒ బాలాజీ తదితరులు ఇంటర్వూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు షరీఫ్, పవన్ ఈఓపీఆర్‌డి శారదాదేవి, సిబ్బంది రాజశేఖర్, నాగరాజు, గజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించేలా కార్యచరణ

**పెద్దపంజాణి, ఫిబ్రవరి21 ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పలు జిల్లాల్లోఉన్న వాల్మీకులను ప్రభుత్వం ఎస్టీలుగా గుర్తించేందుకై త్వరలోనే కార్యచరణ రూపొంది స్తామని వాల్మీకిసంఘం రాష్ట్ర అధ్యక్షుడు పులి శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలకేంద్రంలో జరిగిన కార్యవర్గసమావేశంలో ఆయనపాల్గొని ప్రసంగించారు. గతంలో టీడీపీ వాల్మీకులను ఎస్టీలుగా చేరుస్తామని హామీ ఇచ్చిందని ఈమేరకు వాల్మీకుల ఆకాంక్షను సిఎం చంద్రబాబునాయుడు నెరవేర్చాలని ఆయనకోరారు. ఇందుకు సంభందించి రాష్ట్రంలోని 175మంది ఎమ్మెల్యేలకు తమసంఘం తరుపున వినతిపత్రాలు అందజేస్తామని పేర్కొన్నారు. వాల్మీకిసంఘ నేతలు సద్దల జయసింహ, గడదేశి వెంకటరమణ, టెక్కుపల్లి మహేష్, దొరస్వామి, తలారి రమేష్, బాగారెడ్డి, శ్రీనివాసులు, గంగప్ప, చలపతి, నగేష్, టి.మంజునాథ, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ డైరీని ఆవిష్కరించిన కమీషనర్

**చిత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ నరసింహప్రసాద్ శుక్రవారం టౌన్ ప్లానింగ్ విభాగం రూపొందించిన 2025 సంవత్సరపు డైరీని ఆవిష్కరించారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో శుక్రవారం టౌన్ ప్లానింగ్ విభాగం రూపొందించిన డైరీని కమీషనర్ నరసింహప్రసాద్ ఆవిష్కరించి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ డైరీలో అన్ని విషయాలు వున్నాయని ఈ డైరీ అందరికి ఉపయోగకరంగా వుంటుందన్నారు. టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నాగేంద్ర మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ప్రతి ఏడాది నూనత డైరీలను ఆవిష్కరించడం అనవాయితీగా వస్తుందన్నారు. ప్రస్తుతం ముద్రించిన డైరీలో టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ఉపయోగపడే సమాచారం వున్నట్లు పేర్కొన్నారు.

## 56యూనిట్లు 257మంది హాజరు

**చౌడేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** స్థానిక మండల పరిపాలనా భవనంలో బిసి కార్పొరేషన్ రుణాల కోసం ధరఖాస్తు చేసుకొన్న నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 56యూనిట్లు మంజూరు కాగా 257మంది నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారని ఎంపిడిఓ లీలా మాధవి తెలిపారు.

## నీటి కుంటలను ఏర్పాటు చేసుకోండి

***తవణంపల్లె, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*** మండలంలోని సన్న, చిన్నకారు రైతులు ఉపాధిహామీ పథకం ద్వారా నీటి కుంటలను ఏర్పాటు చేసుకోవాలని ఎంపీపీ పట్నం ప్రతాప్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించే పలు సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందించాలని అధికారులకు సూచించారు. అలాగే మండల తహశీల్దార్ సుధాకర్ మాట్లాడుతూ ప్రస్తుతం రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. సమావేశంలో శాఖ వారిగా సమీక్ష నిర్వహించారు. ఈసమావేశంలో ఎంపీడీఓ రెడ్డిబాబు, జడ్పీటీసీ భారతి, వైస్ ఎంపీపీ శోభలతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవం

**కల్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** బడిలో భాషల సంబరాలు ముగింపు రోజులో భాగంగా అంతర్జాతీయ తెలుగు భాషా దినోత్సవాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కల్లూరు నందు ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీవాణి తెలిపారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, విద్యార్థులతో కథలు చెప్పించడం మొదలగు పోటీలు విద్యార్థులతో శ్రీకృష్ణదేవరా యలు వారి అష్టదిగ్గజ కవుల వివిధ వేషధారణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాషా ఉపాధ్యాయులు దొరస్వామి, ఈశ్వరయ్య, కాటయ్య, అమృతవల్లి, కిరణ్మయి, సిద్దయ్య, ఉపాధ్యాయులు వెంకటసిద్దులు, వెంకట రమణారెడ్డి, రాజేంద్ర, వేణుగోపాల్, స్నేహమాలిని, పద్మ వేణి, రహ్మద్ భాషా, సైదుల్లా, శివరాజు, చలపతి, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**కల్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి అర్చనలు పూజలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమారాచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించి మంగళహారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.

## శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**కల్లూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పులిచెర్లలో మురళీమోహన్‌రెడ్డి మరియు కొందరి సహకారంతో నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి ఆలయంలో స్వామి శ్రీనివాస దీక్షితుల బృందం 11మంది పేద పండితుల ఆధ్వర్యంలో ప్రారంభమైన గణపతి పూజ, గంగా పూజ, వాస్తు పూజ యాగశాల యందు కలిశాల పూజ కార్యక్రమాలు సాయంత్రం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మీ శ్రేయోభిలాషి రాయల్ మోహన్, ఎన్.ఎస్.రెడ్డి, ప్రకాష్, నాదమునిరెడ్డి, రవీందర్‌రెడ్డి, మధుసూదన రెడ్డి, రఘునాథరెడ్డి, సంపంగి రమణ, శ్రీధర్, దొర గిరిధర్‌రెడ్డి, రామ్ కుమార్ రెడ్డి, రమేష్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి , నాగయ్య, దొర గురుస్వామి, రఘు, శివకుమార్, గోవింద్‌రెడ్డి, లక్ష్మయ్య, దేవేందర్‌రెడ్డి, ఎల్లారెడ్డి రామ్మూర్తి, రమణారెడ్డి, రామ్మూర్తి నాయుడు, కేశవ నాయుడు, శ్యామ్‌రెడ్డి, చంద్రారెడ్డి. ఎల్ఐసి ప్రభాకర్, పూల కుమార్, మురళీమోహన్‌రెడ్డి, యూత్ సభ్యులు గోటూరి వంశస్థులు పులిచెర్ల చుట్టుపక్కల గ్రామస్తులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకొన్నారు.



## విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ అవసరం

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** విద్యార్థుల ప్రవర్తనపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమని ప్రముఖ తమిళనాడు వక్త చెన్నైకు చెందిన పొన్నుస్వామి పేర్కొన్నారు. కుప్పం పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. బిసిఎన్ గ్రూప్స్ ఛైర్మన్ బిసి నాగరాజ్ మాట్లాడుతూ తమ విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులను ఉత్_మ విద్యార్థులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన సా ంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ ఛైర్‌పర్సన్ శాంతనాగరాజ్, వైస్ ఛైర్మన్ డాక్టర్ సునీల్ రాజ్, సిఇఒ సాగర్ రాజ్, కెఇసి ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌బాబు, ప్రిన్సిపాల్ దమయంతి, కెజెసి ప్రిన్సిపాల్ సుప్రియ, కెడిసి ప్రిన్సిపాల్ సుధారాణి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఆర్టీసీలో సమస్యల పరిష్కారంకు చర్యలు చేపట్టాలి

- రాష్ట్ర వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఎపిఎస్ ఆర్టీసీ సంస్థలో ఉన్న పలు సమస్యల పరిష్కారంకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్, మాజీ డిజిపి ద్వారక తిరుమలరావును ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం కోరారు. శుక్రవారం విజయవాడలో ఆర్టీసీ ఎండిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఆర్టీసీలో ఉన్న పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. బస్సులను ఎలక్ట్రిక్ బస్సులుగా మార్చడంతో పాటు ఆర్టీసీ ఆదాయ మార్గాలు పెంచే అంశాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కారం తదితరాలపై చర్చించారు. అ ంతకు ముందు ఎండిని ఘన ంగా సత్కరించారు. కార్యక్రమంలో మాజీ గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్రబాబు పాల్గొన్నారు.



## యువత అప్రమత్తంగా వ్యవహరించాలి

*- ద్రవిడ వర్సిటీ విసి ఆచార్య దొరస్వామి*

***కుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*** విపత్తుల సమయంలో యువత అప్రమత్తంగా వ్యవహరించాలని ద్రవిడ వర్సిటీ విసి ఆచార్య దొరస్వామి సూచించారు. శుక్రవారం వర్సిటీ ఎన్ఎస్ఎస్ విభాగం, సత్యసాయి సేవా సంస్థల అధ్వర్యంలో వర్సిటీలో విపత్తుల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా విసి మాట్లాడుతూ విపత్తుల సందర్భంగా మనల్ని రక్షించుకోవడంతో పాటు ఆపదలో చిక్కుకున్న వారిని రక్షించాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. రిజిస్ట్రార్ ఆచార్య కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రమాదాల నుంచి రక్షించుకునేందుకు నైపుణ్యాలు తెలుసుకోవాలన్నారు. అకడమిక్ డీన్ డాక్టర్ శ్యామల మాట్లాడుతూ విజయవాడ వరదల సమయంలో సిఎం చంద్రబాబునాయుడు చేసిన సేవలను వివరించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ యశోద, పిఒలు తోట వెంకటస్వామి, హరికృష్ణ, శ్రీనివాస్, శోభారాణి, శైలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిరుద్యోగ రుణాలకు 24న ఇంటర్వ్యూలు



**పుంగనూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** పట్టణంలో బీసీ, ఈబీసీ, కాపు, కమ్మ, రెడ్డి కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 24న బ్యాంకులతో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ మధుసూదన్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగులు సంబంధించిన ధ్రువపత్రాలతోపాటుతాము నిర్వహించ బోయేఉపాధికిచెందినడాక్యుమెంట్లనుకూడాఇంటర్వ్యూలోపొందుపరచాలన్నారు.

## చికెన్‌పై అపోహాలు వద్దు

**పూతలపట్టు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో చికెన్ పై అపోహాలు వద్దు ఎమ్మెల్యే మురళీమోహన్ తెలిపారు. శుక్రవారం అంబేద్కర్ సర్కిల్ వద్ద అన్నదానం కార్యక్రమం ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ గుంటూరు మురళి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బర్డ్ ఫ్యూ కోళ్లకు వచ్చింది. చిత్తూరు జిల్లాలో లేదు 700 మందికి చికెను వైట్ రైస్ భోజనాలు పెట్టారు. చికెన్ పై అపోహాలు వద్దు అయితే చికెను బాగా శుభ్రం చేసుకుని ఉడికించడం ద్వారా అందులో వైరస్ చనిపోతుంది. అలాకాకుండా ఉడకని చికెన్ తినకూడదు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు గణపతి సి.కె తదుపరి పాల్గొన్నారు.



## కొండమల్లేశ్వరస్వామి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

**వెదురుకుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కొండమల్లేశ్వరస్వామి ఆయలంలో శివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యే, రాష్ట్ర విప్ డాక్టర్ వియం.థామస్‌ను ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానం పలికారు. మండలంలోని మాంబేడు పంచాయితీ పరిధిలో డిఆర్ఎన్.కండిగ సమీపంలో అరుణగిరి కొండ పై వేలసిన శ్రీపల్లెకొండ మల్లేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని జరుగు ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరుకావలని, శివపార్వతులకు పట్టువస్త్రాలు అందజేయాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఎమ్మెల్యేకు కమిటీ సభ్యులు దుశాలువతో సన్మానించి ఆహ్వాన పత్రిక, స్వామి జ్ఞాపిక, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ కమిటీ సభ్యులు మోహన్ యాదవ్, గ్రామ కమిటీ కార్యదర్శి యుగంధర్, నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు గురసాల కిషన్ చంద్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాతృభాషా దినోత్సవం

***వెదురుకుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*** వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంను ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నపూర్ణ శారద అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు భాష విశిష్ట, చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను తెలుసుకోవాలంటే ఖచ్చితంగా మాతృభాషలోనే సాధ్యమన్నారు. తెలుగు భాష గొప్పతనం, శ్రీకృష్ణ దేవరాయులు తెలిపారని వివరించారు. తెలుగు భాషలలో మాట్లాడాలి, జాతీయ భాషను అర్థం చేసుకోవాలి, ఇంగ్లీషు భాషలలో విజ్ఞానాన్ని పంచుకోవాలని విద్యార్థులకు చూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు భరణినాథ్‌రెడ్డి, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ వెంకటేష్. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసన్నలత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కుంకుమ శోభిత వదనా... ముగిసిన కుంకుమార్చన

**బోయకొండ(చౌడేపల్లి) ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శోభకృత్ నామ సంవత్సరే మాఘమాసే కృష్ణపక్షే షష్టీ...అంటూ బోయకొండ గంగమ్మ నామస్మరణతో ఆలయం మార్మోగింది. శక్తిస్వరూపిణీ గంగమ్మ ఆలయం లో 3రోజులుగా జరుగుతున్న లక్షకుంకుమార్చన శుక్రవారంతో ముగిసింది. గంగమ్మకు ప్రీతిపాత్రమైన కుంకుమార్చనలో 1017మంది దంపతులు ఉభయదారులుగా పాల్గొన్నట్లు ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన ప్రారంభించిన తర్వాత వెయ్యి మందిపైగా ఉభయదారులుగా పాల్గొనడం ఇదే ప్రథమమని ఆయ అన్నారు. ఆలయంలో ఉదయాన్నే వేదపండితులు, అర్చకులచే గంగమ్మకు విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాహుకాల సమయంలో అమ్మవారిని అభిషేకించినంతరం వివిధ రకాల పుష్పాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులందరికీ ఉచిత భోజన వసతి కల్పించారు. ఆలయ అధికార, సిబ్బంది, అర్చకులు సేవలందించారు.



## ముగిసిన పరికిదొన ఆవులపబ్బం

**పరికిదొన(చౌడేపల్లి), మార్చి 1 ప్రభాతవార్త :** కాటమరాజుకు దీపారాధనలో మహిళలు...దూర ప్రాంతాల నుంచి వచ్చిన స్నేహితులతో యువకుల కేరింతలు... బంధుగణంతో పెద్దల ముచ్చట్లు... ఇలా మండుటెండ ఆవులపబ్బం ఆ గ్రామాల్లో సంక్రాంతి సందడిని మోసుకొచ్చింది. మండలంలోని పడమర ప్రాంతాల్లో సంక్రాంతి పండుగను చేసుకోకుండా ఆవులపబ్బాన్ని వైభవంగా జరుపుకొంటారు. రెండు రోజులపాటు జరిగిన ఆవుల పబ్బం శుక్రవారంతో ముగిసింది. చివరి రోజున గడ్డంవారిపల్లి, పరికిదొన, ఆమినిగుంట పంచాయతీకి చెందిన 12గ్రామాల రైతులచే ఏర్పాటు చేయబడ్డ చాందినీబండ్లు భక్తులను అలరించాయి. పరికిదొనకు కిలోమీటరుదూరంలోనిఅడవిలోగలకాటమరాజుఆలయానికిచాందినీబండ్లతోవెళ్ళి మొక్కులు తీర్చుకొన్నారు.



## గంగమ్మ సేవలో స్వర్ణమ్మ

**బోయకొండ(చౌడేపల్లి), ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శక్తిస్వరూపిణి బోయకొండ గంగమ్మను మాజీ మంత్రి, పుంగ నూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సతీమణి స్వర్ణ మ్మ అమ్మవారిని దర్శించుకొన్నారు. అనంతరం లక్షకుంకు మార్చనలో పాల్గొన్నారు. ఆలయ ఇఒ, ఉపకమీషనర్ ఏకాంబరం ఆమెను సాదరంగా ఆహ్వానించి, వేదాశీర్వాదం, కుంకుమార్చనంతరం పవిత్ర తీర్థ ప్రసాదాలందించారు. గంగమ్మ మెమొంటోతో సత్కరించారు.



## దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలి

**చౌడేపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** దీర్ఘకాలిక వ్యాధుల పట్ల అప్రమత్తంగా వుండాలని వైద్యాధికారి పవన్‌కుమార్ అన్నారు. చౌడేపల్లి పరిధిలోని గోసలకుర పల్లిలో వేలూరు సిఎంసి చిత్తూరు క్యాంపస్ చీలాపల్లి సంయుక్త ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టారు. అసంక్రమిత వ్యాధులు, బిపి, మధుమేహం వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు స్టార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. శాస్త్రవేత్త అశోక్‌కుమార్, సిఎంసి, పిహెచ్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

---

## ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఎవరెవరు ఏ డ్యూటీలు చేస్తున్నారని ఆరా తీశారు. బీట్ సిస్టం బలోపితం చేసి అధికారుల పర్యవేక్షణ నిరంతరాయంగా ఉండాలన్నారు. ఎఫ్ఐఆర్ ఇండక్షన్లో ఫిర్యాదులు ముద్దాయిల యొక్క వివరాలు నమోదు చేస్తున్నారా, పార్ట్ వన్ 1, మైంటైన్ చేస్తున్నారా, ముద్దాయిల యొక్క అరెస్టు వివరాలను సంబంధిత రికార్డులను నమోదు పరుస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ఉత్తర్వులను సీఐ, సిబ్బందికి తెలియపరుస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. స్టేషన్‌కు వచ్చిన బాధితులను ఎస్పీ విచారించి వారి పట్ల పోలీస్ సిబ్బంది ఎలా వ్యవహరిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది ఫిర్యాదు పట్ల మర్యాదగా నడుచుకోవాలని, లేదంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నమోదు చేసిన జీడీలను సక్రమంగా సిఐ ఆఫీస్‌కి డీఎస్పీ ఆఫీస్‌కి పంపుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈస్ట్ ఎస్ఐ బాలకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.



## సదస్సుల్లో వచ్చిన సమస్యలు పరిష్కారం : అర్డీఓ

**యాదమరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుండి సమస్యలపై వచ్చిన అర్జీలను సత్వరం పరిష్కరించాలని అర్డీఓ శ్రీనివాసులు తహసిల్దారు పార్థసారధిని ఆదేశించారు. యాదమరి తహసిల్దారు కార్యాలయంలో శుక్రవారం అర్డీఓ శ్రీనివాసులు తహసిల్దారు పార్థసారధి, రెవెన్యూ సిబ్బందితో శుక్రవారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో అర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ రెవెన్యూ సదస్సుల్లో మండల పరిధిలో ప్రజల నుండి రెవెన్యూ అధికారులకు 966 సమస్యలపై అర్జీలు అందాయని, వీటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



## మహిళల భద్రత పోలీసుశాఖ బాధ్యత

**గుడిపాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మహిళల భద్రత పోలీసు శాఖ బాధ్యత అని చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు పేర్కొన్నారు. చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు శుక్రవారం స్థానిక ఎస్ఐ రామ్మోహన్‌తో కలిసి స్థానిక ప్రభుత్వ వైద్యశాఖ, లక్ష్మీ నరసింహ ఫార్మసీ కళాశాలలో మహిళల భద్రతపై విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్‌పెక్టర్ శ్రీధర్‌నాయుడు మాట్లాడుతూ మహిళలు సమాజంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా తమకు ఎలాంటి అన్యాయం జరిగినా, హింసకు గురైనా ఎలాంటి కఠిన నిర్ణయాలు తీసుకోకుండా, ఆత్మహత్యలకు పాల్పడకుండా పోలీసులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామ్మోహన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జీవిత లక్ష్యాలను చేరుకోవాలి : ఎమ్మెల్యే కలికిరి

బంగారుపాళ్యం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:



తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను ప్రతి విద్యార్థి చేరుకోవాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ అన్నారు. శుక్రవారం స్థానిక విజ్ఞాన్ విద్యాసంస్థల వార్షికోత్సవం కళాశాలలో జరిగింది. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం ప్రతి విద్యార్థి కష్టించి చదవాలన్నారు. క్రమశిక్షణ పట్టుదలతో అనుకున్న లక్ష్యంను సాధించడం సులభమన్నారు. ఈ కార్యక్రమంలో బంగారుపాళ్యం ఇన్స్‌పెక్టర్ కత్తి శ్రీనివాసులు, ఎంఇఓ నాగేశ్వరరావు, కళాశాల కరెస్పాండెంట్ వెంకటాచలం, పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్‌ను కళాశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది.

## వక్ఫ్ కబ్జాదారులపై చర్యలు

**చిత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

చిత్తూరు నగర పరిధిలో వక్ఫ్ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని ఎపి రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్ డిజిపికి లేఖ రాశారు. చిత్తూరు వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వక్ఫ్ కబ్జాదారులకు నోటీసులు జారీ చేయడంతో నోటీసులు తీసుకున్న వారు వక్ఫ్ ఇన్స్‌పెక్టర్‌పై తప్పుడు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన వక్ఫ్ సిఇఓ అబ్దుల్ అజీజ్ వక్ఫ్ ఇన్స్‌పెక్టర్‌పై ఫిర్యాదు చేసిన వ్యక్తులపై, వక్ఫ్ భూముల కబ్జాదారులపై విచారించి చర్యలు తీసుకోవాలని డిజిపికి లేఖ రాశారు.

## మాలలు సర్వతోముఖాభివృద్ధి దిశగా కూటమి ప్రభుత్వం

- ఎపి మాల వెల్ఫేర్ సహకార ఆర్థిక సంస్థ ఛైర్మన్ డాక్టర్ పి.విజయకుమార్



**చిత్తూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సిఎం నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్ దిశా నిర్దేశంతో మాల సామాజికవర్గ ప్రజల ఆర్థిక స్వాతంత్ర్యం, సర్వతోముఖాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ పెదపూడి విజయకుమార్ అన్నారు. టిటిడిసి జిల్లా సమాఖ్య సమావేశభవనంలో శుక్రవారం ఎపి రాష్ట్ర మాల వెల్ఫేర్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయ కుమార్ రాష్ట్ర డైరెక్టర్లు యుగంధర్ పొన్నా, పి.కుమారిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఛైర్మన్ పి.విజయకుమార్ మాట్లాడుతూ జిల్లాలో మాల సామాజిక వర్గానికి చెందిన అన్ని వర్గాలకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. ఇందులో భాగంగా స్వయం ఉపాధి కల్పనకు రుణాలు మంజూరు చేయడానికి కృషి చేస్తోందన్నారు. ఎస్సీల అభివృద్ధి కోసం భవిష్యత్తులో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టనున్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా సాంఘీక సంక్షేమ శాఖ అధికారి చెన్నయ్య, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## క్రీడల హబ్‌గా చంద్రగిరి : ఎంఎల్ఏ పులివర్తి




చంద్రగిరి, ఫిబ్రవరి 21 ప్రభాత వార్త: చారిత్రాత్మక చంద్రగిరిని అన్నిరంగాలలో అభివృద్ధి చేయడంతో పాటు ప్రత్యేకంగా క్రీడల హబ్‌గా తీర్చిదిద్దుతానని ఎంఎల్ఏ పులివర్తి నాని అన్నారు. స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం ఆయన 12వ రాష్ట్ర స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను అట్టహాసంగా ప్రారంభించారు. ఓపెన్ కేటగిరీలో నిర్వహిస్తున్న ఈ పోటీలలో 8 జట్లు మహిళలు, 16 జట్లు పురుషులు మొత్తం 350 మంది తమ సామర్థ్యాలను ప్రదర్శించనున్నారు. చంద్రగిరిలో జాతీయ స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తే ముఖ్య అతిధిగా ఐటి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను తీసుకు వస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శివరామ సుబ్బయ్య, టిడిపి నాయకుడు, డాలర్స్ గ్రూప్ ఛైర్మన్ దివాకర్ రెడ్డి, రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ అసోసియేషన్ ఛైర్మన్ పడిగల సురేష్‌బాబు, జరనల్ సెక్రటరీ రంభ ప్రసాద్, ఎడిఫై స్కూల్ డైరెక్టర్ ప్రణీత్, రాష్ట్ర ఫ్లోర్ బాల్ సెక్రటరీ కె.జె.జోసెఫ్, హెచ్ఎం విజయ, టిడిపి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి సింగు సుధ, తుడా మాజీ డైరెక్టర్ ఏజి పల్లి బాల, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్‌భాషా, లంకెళ్ళ లలిత, టిడిపి మండల ఉపాధ్యక్షుడు శానంబట్ల తులసి రెడ్డి, టిడిపి రైతు నాయకుడు కన్నయ్య నాయుడు, మంగాపురం భాస్కర్ రాయల్, సక్కుర్ ధనంజయ రెడ్డి, పిడి సక్కుర్ నిరంజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అన్ని విధాలా ఆదుకుంటాం - ఎమ్మెల్యే

**కేవీబీపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండలంలోని అంజూరుకు చెందిన గ్రామానికి చెందిన పుత్తూరు రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం రాత్రి రైలు పట్టాలు దాటుతుండగా విద్యార్థి ఎం.బాలాజీ కొల్లం ఎక్స్‌ప్రెస్ ట్రైన్ ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ సంఘటన తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం ఆకస్మికంగా మృతి చెందిన అంజూరు గ్రామానికి చెందిన విద్యార్థి బాలాజీకి శ్రద్ధాంజలి తెలిపారు.

## పుత్తూరులో రైలు ఢీకొని విద్యార్థి మృతి!



**పుత్తూరురూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పుత్తూరులో రైలు ఢీకొని విద్యార్థి మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి జరిగింది. పుత్తూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎం.బాలాజీ బీకాం మొదటి సంవత్సరం చదువుతున్నాడు. పుత్తూరు రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి రైలు పట్టాలు దాటుతుండగా కొల్లాం ఎక్స్‌ప్రెస్ ఢీకొనడంతో తల పగిలి వెనుక భాగం నుజ్జు నుజ్జు అయి మెదడు బయటికి వచ్చి బలమైన రక్త గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య ఆధ్వర్యంలో విద్యార్థి చిత్రపటానికి శుక్రవారం శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సంతాప సభలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కోటేశ్వరయ్య మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో నిర్లక్ష్యంగా ఉండరాదని అన్నారు.

## మాతృభాషా దినోత్సవ వేడుకలు



**పుత్తూరురూరల్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** పుత్తూరు మండలంలోని గొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మాతృభాష దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయురాలు భారతి జీవితంలో ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా అమ్మను మరచిపోకూడదన్నారు.

## విశేష ఆభరణ అలంకరణలో శ్రీ కాలభైరవ స్వామి

**నగరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** నగరి పట్టణంలో వెలసి ఉన్న శ్రీకాళ భైరవ స్వామి అష్టమి పూజలు వైభవంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదాలు వితరణ చేశారు.

## మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**వడమాలపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సదాశివకోనలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా మహా శివరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ కోరారు. శుక్రవారం తిరుపతిలోని ఆయన నివాసంలో సదాశివకోన శివరాత్రి ఉత్సవాల గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎండోమెంట్ ఈవో జయకృష్ణ, చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు, శ్రీదర్‌రాజు, డిల్లీ ప్రసాద్, మంజుల, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం



**రామచంద్రాపురం ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** భూముల రీ సర్వేతో రైతుల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తహశీల్దార్ వెంకటరమణ అన్నారు. శుక్రవారం సొరకాయల పాళ్యంలో జరుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. రైతులు అందుబాటులో వుండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి అమృత, మండల సర్వేయర్ రమేష్‌బాబు, విలేజ్ సర్వేయర్లు పాల్గొన్నారు.

## క్లినికల్ ట్రయల్స్‌తో ఆరోగ్యం



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** క్లినికల్ ట్రయల్స్‌తో ప్రజలు ఆరోగ్యంగా జీవించవచ్చని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నిరంజన్ బాబు అన్నారు. శుక్రవారం వెంకట్రామాపురంలోని సెవెన్ హిల్స్ ఫార్మశీ కళాశాల ప్రాంగణంలో ప్రపంచ వ్యాప్తంగా క్లినికల్ ట్రయల్స్, సవాళ్ళు, అవకాశాలు, పోకడలు అనే అంశాలపై రెండు రోజుల జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఎం ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫార్మశీ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ కవిత, కళాశాల కరస్పాండెంట్ ఎం.సుమలత, తదితరులు పాల్గొన్నారు.

## మైనారిటీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

**చంద్రగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ కార్పొరేషన్ ద్వారా మంజూరు చేయనున్న సబ్సిడీ రుణాలకు అర్హులైన వారి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎంపిడిఓ (ఎఫ్ఏసి) శేఖర్ తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలానికి చెందిన ముస్లీమ్, సిక్కులు, బుద్దులు, జైన్‌లు, పార్శిల కొరకు 23 యూనిట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు సెట్లు దరఖాస్తులను సచివాలయంలో అందజేయాలన్నారు.

## కరాటేలో నోబుల్ బుక్‌ఆఫ్ రికార్డు సాధించిన నీలేష్



**తిరుపతిరూరల్, ఫిబ్రవరి21 ప్రభాతవార్త:** షిటోరియో కరాటీ పోటీలలో కుర్రకాల్వ నీలేష్ ఉత్తమ ప్రతిభను కనబరిచి, నోబుల్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించాడు. తిరుపతిరూరల్ చిగురువాడ గ్రామ పంచాయతీకి చెందిన కుర్రకాల్వ నీలేష్ గత ఏడాది గుంటూరులో జరిగిన షిటోరియో అవార్డు కైవసం చేసుకున్నట్లు తెలిపారు. కరాటేలో వరల్డ్ రికార్డు సాధించిన కుర్రకాల్వ నీలేష్‌ను పలువురు ప్రసంశించారు.

## వైసీపీ రైతు విభాగం కార్యదర్శిగా గుణశేఖర్‌రెడ్డి



**విజయపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** వైసీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శిగా విజయపురం మండలానికి చెందిన గుణశేఖర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి రోజా విజ్ఞప్తి మేరకు ప్రియతమ నాయకులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నన్ను రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శిగా నియమించినందుకు శుక్రవారం నగరి వైసీపీ కార్యాలయంలో మాజీ మంత్రి రోజాను కలసి శాలువ కప్పి, పూలమాల వేసి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం

**బుచ్చినాయుడు కండ్రిగ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:**

అమ్మఒడి నుంచి నేర్చుకున్న భాష మాతృభాష తెలుగుకి అక్షర రూపం ఇస్తూ భాషను భావితరాలకు వారసత్వంగా అందించాల్సిన బాధ్యత విద్యార్థులందరిపై ఉందని ప్రధానోపాధ్యా యులు రూపేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా మండలంలోని కల్లివెట్టు ఉన్నత పాఠశాలలో కవి, రచయిత, తెలుగు ఉపాధాయయులు యువశ్రీ మురళి ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు తల్లి వేషధారణతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం నాదెండ్ల మురళి, ఒబ్బు దేవిప్రసాద్, వేణుగోపాల్, లక్ష్మయ్య, దాసు, దేవేంద్ర, జగన్నాథం, మురళి ప్రసాద్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ఎన్ఎస్ఎస్ విద్యార్థులు



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జాతీయ యువజన క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో తమిళ నాడు రాష్ట్రం నాగర్ కోయిల్ నందు ఫిబ్రవరి 22 నుంచి 28 వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరంకు ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ బ్యూరో ఆధ్వర్యంలో ఐదు మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీసీ సీహెచ్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతినాయుడు శిబిరంలో పాల్గొనన్ను విద్యార్థులను అభినందించారు. శిబిరంలో నిర్వహించే అన్ని కార్యక్రమాలలో భాగ స్వామ్యం కావాలని విద్యార్థులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, మీడియా కోఆర్డినేటర్స్ డాక్టర్ పాకనాటి హరికృష్ణ, ప్రొఫెసర్ దామోదరం, విద్యార్థులు పాల్గొన్నారు.

## భావితరాలకు మాతృభాష ఆవశ్యకత



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మాతృభాష మనుగడను కాపాడాలంటే భావితరాలకు తెలుగు భాష ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉందని డీన్ ప్రొఫెసర్ సి వాణి పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ, సెంట్రల్ బ్యూరో అఫ్ కమ్యూనికేషన్, కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సావేరి అతిథి గృహం వేదికగా శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేందర్ చౌదరి, రామమూర్తి కందాళ, హరికృష్ణ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## అవకాశాలను అంది పుచ్చుకోవాలని



**తిరుపతి విద్య ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో హోమ్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల వర్క్ షాప్ ముగింపు సమావేశం శుక్రవారం జరిగినది. రెండు రోజుల జాతీయ స్థాయి వర్క్ షాప్ ఎంబ్రాయిడరీ విత్ ఎంబ్లిష్మెంట్స్ టు స్పార్క్ యువర్ క్రియేటివిటీ అనే అంశంపై జరిగిన ముగింపు సమావేశంకు ప్రిన్సిపాల్ టి నారాయణమ్మ అధ్యక్షత వహించారు. కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ హ్యాండ్ ఎంబ్రాయిడరీ ద్వారా స్వయం ఉపాధి రంగంలో అవకాశాలను అంది పుచ్చుకోవాలని విద్యార్థినులకు తెలిపారు. ఈ ముగింపు సమావేశంలో హోమ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్‌వి లక్ష్మి, డాక్టర్ జి.శ్రీవాణి, డాక్టర్ జి నాగమణి, డాక్టర్ కే చెంచులక్ష్మి, డాక్టర్ ఎం ఉమా రాణి, డాక్టర్ జి వాణి ప్రశాంతి, హోం సైన్స్ విద్యార్థినిలు డీ.కె డబ్ల్యు కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

## గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చే బాధ్యత డ్రైవర్లదే : ఆర్టీవో



**సత్యవేడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సత్యవేడు మండల పరిధిలోని స్కూలు పిల్లలను వారి గమ్య స్థానాలకు క్షేమంగా చేర్చే బాధ్యత స్కూలు బస్సు డ్రైవర్లదేనని పుత్తూరు మోటారు వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ స్పష్టం చేశారు. శుక్రవారం శ్రీసిటీ ప్రాంతంలో శ్రీసిటీ సీఐ బి.వి.శ్రీనివాసులు, ఎస్ఐ హరిప్రసాద్ ఆధ్వర్యంలో పలు స్కూలు బస్సుల తనిఖీకి సంబంధించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మోటారు వాహనాల తనిఖీ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులను మోసుకుపోతున్న స్కూలు బస్సులను వేగంగా నడపరాదన్నారు.

## బీసీ కార్పొరేషన్ దరఖాస్తులు పరిశీలన



**సత్యవేడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** సత్యవేడు మండల పరిషత్ కార్యాల యంలో బీసీ కార్పొరేషన్‌కి సంబంధించి సబ్సిడీ రుణ లబ్ధిదారుల ఎంపికపై అధికారుల బృందం ఇంటర్వ్యూలు నిర్వహించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు జరిగింది. ఇందులో భాగంగా రాళ్ళకుప్పం స్టేట్ బ్యాంకు మేనేజర్ సూర్య ప్రకాశం, శ్రీసిటీ కెనరా బ్యాంకు మేనేజర్ యోగేంద్రనాథ్, దాసుకుప్పం గ్రామీణ బ్యాంకు మేనేజర్ రాసవిహారి బ్యాంకు అధికారుల బృందం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలానికి 69 యూనిట్లు మంజూరు కాగా వీటి కోసం 383 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయితే బీసీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవడంతో లబ్ధిదారుల ఎంపిక అయా బ్యాంకులపై ఆధారపడి ఉంటుందని సర్వత్రా చర్చ సాగుతోంది.

## ఎమ్మెల్యేచే పలు అభివృద్ధి కార్యక్రమాలు



**నాగలాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** నాగలాపురం మండలంలో ఎమ్మెల్యే ఆదిమూలం శుక్రవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. నాగలాపురం చేరుకుని మృతి చెందిన రామచంద్రన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అక్కడి నుంచి నాగలాపురం ఈస్ట్ దళితవాడకు చేరుకుని రూ.5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. తదుపరి మండలంలోని వడ్లకుప్పం గ్రామంలో రూ.13.50 లక్షలతో నూతనంగా నిర్మించిన తాగునీటి పైపులైన్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి వేగంగా జరుగుతోందన్నారు. గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, జిల్లా రైతు ఉప అధ్యక్షులు సుబ్రహ్మణ్యంరాజు, సెక్రటరీ పర్దిబన్, ఎంపీటీసీ ప్రేమ సెల్వకుమార్, మాజీ ఎంపీపీ మురళి, క్లస్టర్ ఎం.డి.కుమార్, వెంకటేశన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీనాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## నేడు నాగలాపురంలో సర్వసభ్య సమావేశం

**నాగలాపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండలంలోని స్థానిక ఎంపీడీవో కార్యాయలంలో శనివారం సాధారణసర్వసభ్య సమావేశం ఉదయం 10.30 గంటలకు నిర్వహించబడుతుందని ఎంపీడీవో వెంకటరత్నమ్మ ఓ ప్రకటనలో తెలిపారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాల అధ్యక్షులు డాక్టర్ సి.భువనేశ్వరి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడమైనది. ముందుగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ భాష మానవజాతి పెంపొందించుకున్న ఒక శక్తివంతమైన సాధనమని భాష వ్యక్తుల ఆలోచనలు భావాలను వ్యక్తీకరించడానికి తోడ్పతుందన్నారు. కార్యక్రమంలో ప్రేమావతి, స్నేహలత, డా.శారద ఎన్ఎస్ఎస్ విద్యార్థిలకు ప్రిన్సిపల్ అతిథుల చేత ప్రశంసాపత్రాలిచ్చారు.

## ముఖ్యమంత్రి రాకకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు.



రేణిగుంట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదివారం తిరుపతి వస్తున్న సందర్భంగా జిల్లా రెవెన్యూ, పోలీస్, వివిధ శాఖల అధికారులు ఆయన భద్రత పట్ల కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆధ్వర్యంలో తిరుపతి (రేణిగుంట) అంతర్జాతీయ విమానాశ్రయంలో వివిధ శాఖల అధికారులతో శుక్రవారం భద్రత పై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తుడా మాజీ చైర్మన్, ప్రస్తుత యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహ యాదవ్ కుమారుని వివాహ వేడుకల్లో పాల్గొనడానికి ముఖ్యమంత్రి రేణిగుంట మండలం తూకివాకం లోని ఓ ప్రైవేటు కల్యాణ మండపానికి వస్తున్న నేపథ్యంలో ఆయన ప్రయాణించే మార్గంలో అణువణువు, బాంబ్, డాగ్ స్క్వాడ్ల తో పరిశీలించారు. మార్గంలోని మలుపుల వద్ద, కల్వర్టుల వద్ద పోలీసు బలగాలను మోహరింపజేస్తున్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, సిబ్బందిని కలెక్టర్, ఎస్పీలు హెచ్చరించారు. కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ బాలాజీ నాయక్, అదనపు ఎస్పీలు రవి మనోహర్ ఆచారి, శ్రీనివాసులు, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, రేణిగుంట డీఎస్పీ శ్రీనివాసరావు, విమానాశ్రయ డైరెక్టర్ మన్నె శ్రీనివాస్, రేణిగుంట తహసిల్దార్ సురేష్ బాబు జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్ పంపిణీ.



***రేణిగుంట ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :*** రేణిగుంట మండలం వెదల్లచెరువు ఎస్టి కాలనీ అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం ఆకాంక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేశారు. భారతదేశంలో పుట్టి పెరిగి చదువుకున్న అవినాష్ ఉద్యోగరీత్యా లండన్‌లో ఉంటున్నాడు. అతని కుమారుడు రేయాన్ష్ పుట్టినరోజు సందర్భంగా యూనిఫామ్ దుస్తులు అందజేసి పిల్లలకు మిఠాయిలు చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి ఉదయ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మేకల రమేష్, ఈసీ మెంబర్ కోదండరామిరెడ్డి, అపర్ణ, అంగన్వాడి చిన్నారుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## కైలాసకోన మహాశివరాత్రి ఉతవ గోడపత్రిక ఆవిష్కరణ



**నారాయణవనం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మండలంలోని అరణ్యంకండ్రిగ పంచాయతీ పరిధి కైలాసకోనలో వెలసిన కామాక్షాంబిగా సమేత కైలాసనాధుని మహా శివరాత్రి వేడుకలను పురస్కరించుకొని గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నివాసంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. అంతకుముందు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను. జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్‌కుమార్ దంపతులను దుశ్శాలువతోసత్కరించివేదపండితులువేదమంత్రాలతోఆశీర్వాదించారు. ఆయనతోపాటు కార్యనిర్వాహణాధికారి ఎం కృష్ణానాయక్, నాయకులు శ్రీనివాసయాదవ్, ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నాయకుడు మృతికి సంతాపం



**నారాయణవనం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని నారాయణవనం, పద్మశాలీవీధికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు లోకయ్యనాయుడు(80) శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, మాజీ ఎంపిపి పి గోవిందస్వామి, మండల టిడిపి అధ్యక్షులు ఎన్ భాస్కరన్, యువ నాయకులు పిజి ముకేష్, ఆలీ, మోహన్, రాంబాబు, విజయకుమార్‌లు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

## పద్మావతీ అమ్మవారికి ఘనంగా ఊంజల్‌సేవ



**నారాయణవనం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కల్యాణవెంకటేశ్వరుని ఆలయంలో శుక్రవారం భక్తుల సందడి అధికమైంది. అంతకు ముందు అమ్మవారిని, స్వామివారిని సుప్రభాత సేవలతో సుగంధద్రవ్యాలతో అభిషేకించారు. అనంతరం అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో సుమనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నెయ్యి దీపాలను వెలిగించారు. టిటిడి అధికారులు భక్తులకు అమ్మవారి ప్రసాదాలను అందించారు.

## గుండె ఆపరేషన్ కోసం రూ.35వేలు ఆర్థిక సాయం



**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** జీవకోన సత్యనారాయణపురానికి చెందిన ఆటో డ్రైవర్ మనోజ్‌కుమార్, మోహన తల్లిదండ్రుల కుమార్తె ఎస్.దీప్తి మాధురి(13) గుండె ఆపరేషన్ కోసం దాదాపు 18లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్లు చెప్పారు. వారి కుటుంబ ఆర్థిక దయనీయ పరిస్థితిని గుర్తించిన రుయా శ్రీ వెంకటేశ్వర అంబులెన్స్ సర్వీసెస్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణఆధ్వర్యంలో శుక్రవారం అసోసియేషన్ అధ్యక్షులు డి. కన్నయ్య, ఉపాధ్యక్షులు వి. కృష్ణమూర్తి, భీమయ్య, ట్రెజరర్ సురేష్, కమిటి మెంబర్లు బాలాజీ, ఎన్ నరసింహులు, భాస్కర్, మల్లి, శివ, డి. నరసింహులు, శీను మొత్తం అసోసియేషన్ నేతలు, సభ్యులు కలిసి వారి చేతులు మీదుగా రూ. 35వేలు ఆటో డ్రైవర్ చిన్నారి దీప్తి మాధురి తండ్రి మనోజ్‌కుమార్‌కు నగదు రూపంలో అందజేశారు. మరింత మంది దాతలు ముందుకువచ్చిఆచిన్నారిగుండె ఆపరేషన్ కోసం ఆర్థిక సాయం అందజేయాలనుకుంటే 8977765058,9 494965235లను సంప్రదించవచ్చునని అసోసియేషన్ నేతలు, కమిటీ సభ్యులు తెలియజేశారు.

## శ్రీవారి సేవలో నరేష్ తరిస్తున్నారూ!



**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** శ్రీవారి సేవలో టీటీడీ బోర్డు మెంబర్ నరేష్ కుమార్ తరిస్తున్నారని, వంకిపురం పవన్‌ను తమ కులం నుంచి ఎప్పుడో వెలివేశామని జనసేన పార్టీ రాష్ట్ర నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ఆవుల పాటి బుజ్జిబాబు తెలిపారు. ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తమ సంఘం నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. తిరుమల ముఖద్వారం వద్ద జరిగిన ఘటనపై టీటీడీ ఉద్యోగులు తమ కులానికి చెందిన టీటీడీ బోర్డు మెంబరు నరేష్‌పై తీవ్ర ఆరోపణలు చేస్తూ నిరసనలకు పాల్పడటం బాధాకరంగా ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు. వంకిపురం పవన్ టీటీడీ ఉద్యోగి బాలాజీ మధ్య జరిగిన భాష భేదం వలన జరిగిన తప్పిదాన్ని టీటీడీ ఉద్యోగ సంఘాల నేతలు తప్పుపట్టడం బాధాకరమన్నారు. నారీ శక్తి అవార్డు గ్రహీత, శ్రీవారి కల్యాణ కట్ట మహిళా క్షురకుల వ్యవస్థాపక అధ్యక్షురాలు కె. రాధాదేవి మాట్లాడుతూ టీటీడీ తీసుకునే నిర్ణయాలకు మేము ఎప్పుడూ వ్యతిరేకం కాదన్నారు. టీటీడీలో చిరు ఉద్యోగి అయిన చీర్లకిరణ్, వంకిపురం పవన్ లాంటి మరికొంత మంది టీటీడీ యూనియన్ నేతలు టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి కనుసన్నల్లో మెలుగుతున్నారన్నారు. అసలు నరేష్‌కుమార్, బాలాజీ మధ్య జరిగిన సంభాషలకు సంబంధించిన అసలైనా వీడియోనా టీటీడీ యాజమాన్యం బయట పెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సంఘాల నేతలు, నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## విధులలో అశ్రద్ధ వహిస్తున్న విద్యుత్ శాఖ



**పాకాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** దామలచెరువు మెయిన్ రోడ్డులో రైల్వే వంతెన వద్ద వంక ఒడ్డున మెయిన్ రోడ్డు అనుకోని వున్న 11 కెవి విద్యుత్ కట్ ఆఫ్ కరెంటు పోలుకు చుట్టూ భారీగా పిచ్చి మొక్కలు పెరిగి తీగలు అల్లుకొని కరెంటు స్తంభాన్ని పూర్తిగా చుట్టుముట్టి వాహనదారులకు పెను ప్రమాదం పొంచి వున్నప్పటికీ ఏ ఒక్క విద్యుత్ అధికారి కూడా స్పందించకపోవడం బాధాకరం. నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం అంటున్న స్థానిక ప్రజలు, బిజెపి వెంకటాద్రి నాయుడు కోరుతున్నారు.

## ఉపాధ్యాయులకి వృత్తియే తాము కొలిచే దైవం



***పాకాల, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త:*** పాకాల మండల విద్యా శాఖాధికారి బాబ్జి మండలంలోని తురకపల్లి ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఖాదర్ బాషా ఈ నెల పదవీ విరమణ పొందుతున్న నేపథ్యంలో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జార్జి, యువరాజ్, చెంగల్ రాయులు, అన్సర్ బాషా, కేశవరావు, సునీకర్, సాబీర బేగం, సి.ఆర్.పి శ్రీనివాసులు, కమిటీ ఛైర్మన్ పాల్గొన్నారు.

## మెడికల్ హబ్‌గా తిరుపతి : ఎమ్మెల్యే



**తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** మెడికల్ హబ్‌గా తిరుపతిని తీర్చిదిద్దేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. శుక్రవారం ఉదయం రుయా ఆస్పత్రిలోని ఆర్‌బీఎస్‌కె-డీఈఐసీలో సమగ్ర శిశు అభివృద్ధి కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ కేంద్రానికి ఎస్వీ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో నవజాత శిశువులలో అంధత్వాన్ని నివారించేందుకు అవసరమైన రూ.35లక్షల విలువ జేసే పరికరాలను యూనిసెఫ్ అందించిందన్నారు. శ్రీవారి భక్తులు ముందుకు వచ్చి ప్రభుత్వ ఆస్పత్రులలో ఆధునిక వైద్య పరికరాలు అందించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనిసెఫ్ ప్రతినిధి డాక్టర్ జలాలేమ్, డీఎం అండ్ హెచ్‌వో బాలకృష్ణ నాయక్, డాక్టర్ సంతోష్, డాక్టర్ రాజన్ శుక్లా, డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ శ్రీదర్, ఎస్వీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్, డీఈఐసీ స్టాఫ్, ఏఎన్ ఎంలు, సీడీపీవోలు తదితరులు పాల్గొన్నారు.

## స్కిల్ డెవలప్మెంట్ తోనే ఉద్యోగవకాశాలు



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** ఇంజనీరింగ్ విద్యార్థినులు అకడమిక్ విద్యతో పాటు ప్రధానంగా ఆధునిక సాంకేతికతపై నైపుణ్యాన్ని పెంచుకోవాలని గాదంకి ఎన్ఏఆర్ఎల్ డిపార్ట్మెంట్ ఆఫ్ స్పేస్ హెడ్డి డాక్టర్ కేకేఎస్పీవీ ప్రకాష్ రావు సూచించారు. పద్మావతి మహిళా వర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో విద్యుత్సవ్ 2025 పేరుతో రెండు రోజుల పాటు జరగనున్న జాతీయ స్థాయి సాంకేతిక ఉత్సవ ప్రారంభోత్సవానికి శుక్రవారం ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థుల నుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మల్లికార్జున, ప్రొఫెసర్ వీరారెడ్డి, అధ్యాపకులు హిమబిందు, కే షాలిని, పార్థవిసాయి, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్.ఐ.సి క్యాంపుకు విద్యార్థులు ఎంపిక



**తిరుపతి విద్య, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త :** కన్యాకుమారి లోని వివేకానంద కాలేజ్ వేదికగా ఈ నెల 22 నుండి 28 వరకు జరగనున్న నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంపు లో శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయం ఎన్ఎస్ఎస్ విద్యార్థినులు పాల్గొననున్నారు. క్యాంపుకు ఎన్నికైన విద్యార్థినులు కె. లిఖిత కామాక్షి, జి.వాణి, జె.పావని, ఎమ్. శైలజ, ఎమ్ రేణు, శ్రీ.పీ కంటిన్జెంట్ లీడర్ గా వెళ్తున్న డా.డి.యువశ్రీను, విద్యార్థులను వీసీ ఆచార్య ఉమ, రిజిస్ట్రార్ ఆచార్య రజిని, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ విద్యావతి అభినందించారు.

## ఫ్లెమింగో ఫెస్టివల్‌లో పనిచేసిన కార్మికులకు సర్టిఫికెట్లు




సూళ్లూరుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలో గత జనవరిలో నిర్వహించిన ఫ్లెమింగో ఫెస్టివల్‌లో విశేషంగా పనిచేసిన మున్సిపల్ సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులకు శుక్రవారం సర్టిఫికెట్లు ప్రదానం చేసి ప్రత్యేకంగా అభినందించారు. మూడురోజులు పాటు జరిగిన ఈ ఫెస్టివల్‌లో మున్సిపల్ అధికార యంత్రాంగం మొత్తం కష్టపడి పనిచేసి జిల్లా అధికార యంత్రాంగం నుంచి మన్ననలు పొందారని మున్సిపల్ ఛైర్‌పర్సన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.చిన్నయ్య, మున్సిపల్ వైస్‌ఛైర్మన్ చిన్ని సత్యనారాయణ, కౌన్సిలర్లు మీజూరు రామకృష్ణారెడ్డి, శరత్‌గౌడ్, కళత్తూరు సునీల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలి

సూళ్లూరుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్‌లో ఉన్న తాత్కాలిక కార్మికులను పర్మినెంట్ చేయాలని సిఐటియు నాయకులు శుక్రవారం మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్యకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆపాస్‌ను రద్దు చేసి ప్రైవేటు ఏజన్సీలకు అప్పగించాలన్న మంత్రివర్గ తీర్మానాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు లక్ష్మయ్య, పద్మనాభయ్య, వెంకటరత్నం, రామయ్య, చెంగయ్య, వెంకటలక్ష్మి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడిన విద్యార్థులకు ఎమ్మెల్యే పరామర్శ



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తడ మండలం బోడిలింగాలపాడు సమీపంలో నారాయణ స్కూల్ బస్సు బోల్తాపడిన ప్రమాదంలో గాయపడిన విద్యార్థులను శుక్రవారం ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పరామర్శించారు. ప్రభుత్వా సుపత్రికి తీసుకొచ్చిన విద్యార్థులను ఆమె ఆసుపత్రి లోకి వెళ్లి స్వతహాగా డాక్టర్ కావడంతో సెతస్కోప్ చేతబట్టి ప్రతి ఒక్కరినీ పరీక్షిస్తూ వారి యోగక్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ వైద్యులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. అవసరమైతే నెల్లూరు, చెన్నై ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని ఆమె కోరారు. ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరమని ఆమె చెప్పారు. కాగా, ఈ ప్రమాదంలో 11 మంది విద్యార్థులు గాయాలవడంతో పెద్ద ప్రమాదం తప్పిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు ఆకుతోట రమేష్, పి.మాధవనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను చైతన్యపరిచే ఆయుధం మ్యాజిక్



సూళ్లూరుపేట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ప్రజలను మూఢనమ్మకాల బారిన పడకుండా చైతన్యపరిచేందుకు మ్యాజిక్ కళ ఓ ఆయుధంలా ఉపయోగపడు తుందని సూళ్లూరుపేటకు చెందిన మ్యాజిక్ కళాకారుడు ఎంఎస్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మ్యాజిక్ డేని పురస్కరించుకొని సూళ్లూరుపేటలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 23వ తేదీన ప్రపంచ మ్యాజిక్ డేని సూళ్లూరుపేట కేంద్రంగా నిర్వహించి ప్రదర్శనలు ఇవ్వాలన్న సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు. ప్రముఖ మెజీషియన్ బివి పట్టాభిరాం ఏకలవ్య శిష్యునిగా చిన్నతనం నుంచి తనలో ఉన్న మక్కువతో మ్యాజిక్‌లోని మెళకువలు నేర్చుకొని తాను గత పాతికేళ్లుగా కళా ప్రదర్శనలు చేపడుతున్నట్లు తెలిపారు. సూళ్లూరుపేట ప్రాంతంలో ఈ కళను ప్రోత్సహించేందుకు పలువురు ముందుకు వస్తున్నారని, వారి సహకారంతో మరింతగా ప్రజలకు ఈ కళను చేరువ చేస్తామని ఎంఎస్ రెడ్డి చెప్పారు.

## అక్షరంతో మహిళల జీవితాల్లో వెలుగులు

కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : డ్వాక్రా సంఘాల్లో నిరక్షరాస్యులైన మహిళలను సంపూర్ణ అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఉల్లాస్ కార్యక్రమాన్ని చేపట్టిందని ఐకెపి ఎపిఎం అనిల చెప్పారు. శుక్రవారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ అక్షర జ్ఞానంతో పాటు డిజిటల్ అక్షరాస్యతపైన అవగాహన కల్పిస్తున్నామన్నారు. పదిమంది అభ్యాసకులకు ఒక కేంద్రం చొప్పున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ కాలం పూర్తయ్యాక సార్వత్రిక విద్యాపీఠం ఆధ్వర్యంలో మండల కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. మరొకరిపై ఆధారపడకుండా సంఘ సభ్యులే స్వయంగా కార్యకలాపాలు చేసుకోగలిగేలా తీర్చిదిద్దడమే ఉల్లాస్ ఉద్దేశమని తెలిపారు.

## తెలుగుభాషకు ప్రాణం పోద్దాం : ఎంఇఓ

కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : చెరుకులో తీయదనం, పాలలో స్వచ్ఛదనం, పెరుగులోని కమ్మదనం, మల్లెపూల పరిమళం.. మన మాతృభాష సొంతం. అమ్మభాషను ఆదరిద్దామని అందమైన భాషకు ప్రాణం పోద్దామని కోట ఎంఇఓ మస్తానయ్య అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మాతృభాష దినోత్సవాన్ని కోట, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, చిట్టేడు ఉన్నత పాఠశాలల్లో ఈ కార్యక్రమాలు జరిగాయి. ఎంఇఓ మస్తానయ్య మాట్లాడుతూ రానున్న తరాలకు తెలుగు భాషను అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హ్యాండ్‌బాల్ జట్టుకు విద్యార్థులు ఎంపిక



కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బికెఆర్ ఐఎస్‌టి విద్యార్థులు జెఎన్‌టియుఎ హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైనట్లు కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయకుమార్‌రెడ్డి తెలిపారు. ఆ మేరకు ఎంపికైన ఇందువర్ధిని, ప్రసాద్‌లను ఆయన అభినందించారు. పులివెందులలో జరిగిన హ్యాండ్ బాల్ సెలక్షన్‌లో పాల్గొని అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఎంపికయ్యారని చెప్పారు. వీరు ఫిబ్రవరి 25 నుంచి మార్చి వరకు జరగబోవు సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్శిటీ క్రీడా పోటీల్లో జెఎన్‌టియు వరపున ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఇన్‌ఛార్జి ఎంపిడిఓగా గోపి

కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : కోట మండల పరిషత్ ఇన్‌ఛార్జ్ అధికారిగా గోపీ శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈయన చిల్లకూరు ఎంపిడిఓగా పనిచేస్తూ ఇక్కడికి ఇన్‌ఛార్జ్‌గా పర్యవేక్షిస్తారు. ఆయనకు ఉద్యోగులు పరిచయం చేసుకున్నారు.

## పాఠశాల విలీన ప్రతిపాదనలు రద్దు చేయాలి

కోట, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : కోట మండలం నెల్లూరుపల్లి కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని విశ్వనాథపుర అగ్రహారం ప్రాథమిక పాఠశాల 3, 4, 5 తరగతులను కొత్తపాలెం పాఠశాలలో విలీనం చేస్తూ అధికారులు చేసిన ప్రతిపాదనను విరమించుకోవాలని నెల్లూరుపల్లి కొత్తపాలెం జలసంఘం అధ్యక్షుడు నెల్లూరు మోహన్‌రెడ్డి, విద్యాకమిటీ ఛైర్మన్ శివశంకర్ కోరారు. శుక్రవారం వారు ఎంపిడిఓ వేణు, తహశీల్దార్ జయజయరావు, ఎంఇఓ మస్తాన యృలకు వినతిపత్రం అందజేశారు. విలీనం చేస్తే విద్యార్థులు 2 కిలోమీటర్లు దూరంలో ఉన్న పాఠశాలకు వెళ్లలేక డ్రాపవుట్లుగా మిగిలిపోతారన్నారు. విలీనం ప్రతిపాదనలు విరమించుకోవాలని మోహన్‌రెడ్డి కోరారు.

## తమిళ సరిహద్దుల్లో తెలుగు భాషా దినోత్సవం

తడ, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఆంధ్రా, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లోని తడ మండలం కాసింగాడుకుప్పంలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అక్కడి ఎంపియూపి పాఠశాలలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రా, తమిళనాడు సరిహద్దుల్లో ఈ జాలర్ల కుప్పం ఉంది. ఇక్కడ శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఒక్క తెలుగు మాత్రమే కాకుండా గురువారం తమిళులు జరుపుకున్న తమిళ భాష దినోత్సవ విశిష్టతను కూడా వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యుడు పి.రఘురామయ్య, ఉపాధ్యాయులు ఎస్‌డి కరిముల్లా, ఎం.సుబ్రహ్మణ్యం, తిరుపతి, వివిఎస్‌ఆర్ దాస్, సంధ్య లక్ష్మి, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షుడిగా శంకరయ్య



వెంకటగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్టిఐ అధ్యక్షుడుగా ఆరిశంకరయ్యను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు దాచేస్తుంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పలు అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించింది. ఆర్టిఐ అధ్యక్షుడిగా కౌన్సిలర్ ఆరీ శంకరయ్యను నియమించింది. తనపై ఉన్న నమ్మకంతో ఆర్టిఐ విభాగం అధ్యక్షుడిగా నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి ఇచ్చారని నమ్మకాన్ని వమ్ము చేయనని తెలిపారు.

## మత్స్యశాఖ ద్వారా ఉచిత చేప పిల్లలు విడదల



వాకాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో పిఎంఎంఎస్‌వై పథకం ద్వారా మత్స్యశాఖచే టిడిపి నాయకులు సన్నారెడ్డి విజయ శేఖర్‌రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత చేప పిల్లలు విడదల చేసే కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భార్గవ రామ్, వాకాడు చెరువు అధ్యక్షులు సన్నారెడ్డి కృష్ణారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## సబ్సిడీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

బాలాయపల్లి, ఫిబ్రవరి 21,ప్రభాతవార్త : స్త్రీ శక్తి భవనంలో సబ్సిడీ రుణాల ఎంపిక ప్రక్రియ జరిగింది. 34 యూనిట్లకుగాను 259 దరఖాస్తులు చేసుకున్న వారికి బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కెనరా బ్యాంకు జయంపు బ్రాంచి మేనేజర్ ప్రశాంత్, బాలాయపల్లి మేనేజర్ జె వెంకటరత్నం, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు బంగారు పేట మేనేజర్ వెంకటేశ్వర్లు, వెంకటగిరి మేనేజర్ కిరణ్‌లు లబ్ధిదారులు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పలు కార్పొరేషన్ల ద్వారా అందిస్తున్న సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకున్న వారికి బ్యాంకు మేనేజర్లు ఇంటర్వ్యూలు నిర్వహించారు. 34 యూనిట్లకు గాను 259 దరఖాస్తులు చేసుకున్నారని వారిలో 200 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారని అధికారులు తెలిపారు. ఈ ఇంటర్వ్యూలలో ఈ.ఓ.పి.ఆర్.డి. మోహన రాజు, సచివాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ

బాలాయపల్లి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : హెల్మెట్ ధరించడం రోడ్డు భద్రత నియమాలు పాటించడం వాహనదారులకే కాకుండా వారి కుటుంబ సభ్యుల రక్షణకు సోపానం లాంటిదని ఎస్ఐ కె.గోపి అన్నారు. జయంపు క్రాస్ రోడ్డు సెంటర్‌లో శుక్రవారం వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలపై మరియు మద్యం తాగి వాహనాలు నడపడంపై అవగాహన కల్పించారు. మానవ తప్పిదాలు నిర్లక్ష్యం, మద్యం తాగడం తదితర అజాగ్రత్త వల్లే అధిక శాతం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగి ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

## ఉచితంగా చేప పిల్లలు విడుదల



చిల్లకూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: ఉచితంగా చేప పిల్లలు విడదలచేసే కార్యక్రమం గూడూరు శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ పెంచలకోన ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ తానంకి నానాజీ సూచనలు మేరకు మండల పార్టీ అధ్యక్షులు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం తిక్కవరం గ్రామ చెరువులో పిఎంఎంఎస్‌వై పథకం ద్వారా ఉచితంగా చేప లక్ష చేప పిల్లలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తిక్కవరం గ్రామ సర్పంచ్ ఒడూరు సతీష్ రెడ్డి, సీనియర్ టిడిపి నాయకులు దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, తిక్కవరం సాగునీటి సంఘం అధ్యక్షులు మందపాటి లింగారెడ్డి, తిక్కవరం గ్రామ ఉపసర్పంచ్ ఆవుల ప్రభాకర్, తొణుకు మాల గ్రామ సర్పంచ్ బొమ్మిళ్ల త్రివిక్రమ్, గ్రామ ఉపసర్పంచ్ అరిపినేటి విజయభాస్కర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు మేకల కుమార్, ఎఫ్‌సిఎస్ అధ్యక్షులు మొగిలిగుంట శీనయ్య, వినయ్ మొగిలి గుంట, మస్తానయ్య మొగిలి గుంట, రమణయ్య కల్లూరు, భాస్కర్, ఎఫ్‌సిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమితో అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే



గూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఎన్డీఏ కూటమితో అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని డీఆర్ డబ్ల్యూ కళాశాలలో ఏపి స్కిల్ దెవలప్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు వివిధ ప్రాంతాల నుండి నిరుద్యోగులు హాజర య్యారు. పలు కంపెనీల ప్రతినిధులు అభ్యర్దుల సర్టిఫికేట్లు పరిశీలించి వారితో మాట్లాడారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబం నుండి వచ్చిన వాడినని, తనకు పేదల కష్టాలు తెలుసునని తెలిపారు అందుకే కలెక్టర్‌తో మాట్లాడి ఇక్కడ జాబ్ మేళా ఏర్పాటు చేశానన్నారు. ఈ జాబ్ మేళాలో 350 మందికి ఉద్యోగ అవకాశాలుంటాయని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్కిల్ దెవలప్ మెంట్ అధికారి లోకనాథం, నాయకులు శీలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, కళాశాల ప్రిన్సిపాల్ హనుమంత రావు, వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ నాటికి నూతన హాస్పిటల్ ప్రారంభం : ఎమ్మెల్యే



గూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : హాస్పిటల్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని, ఏప్రిల్ నాటికి నూతన హాస్పిట హాస్పిటల్ ప్రారంభించేలా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే పాశంసునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం గూడూరు ప్రాంతీయ వైద్యశాలలో హాస్పిటల్ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృషి చేయాలని వైద్యులకు తెలియజేశారు. పారిశుద్ధం అస్తవ్యస్తంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి పునరావతం అయితే చర్యలు చేపడతామన్నారు. గూడూరు ఆసుపత్రుల అభివృద్ధి కోసం 12 కోట్లల్లో నిధులు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరెంటెంట్ సారేనా, ఆర్ఎంఓ రవికుమార్, ఏవో కమలాకిరణ్, కమిటీ సభ్యులు సేలం కిరణ్ కుమార్, బిల్లు చెంచురామయ్య, గుండాల భారతి, చిల్లకూరు దసరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



వెంకటగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. వెంకటగిరిలోని ఆయన నివాస గృహంలో 17మందికి 10 లక్షల రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. పేదలు అనారోగ్యంతో బాధపడుతుంటే వారి ఆస్పత్రుల ఖర్చుకు కూటమి ప్రభుత్వం వెంటనే నగదు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఇస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం వైద్య రంగాన్ని విస్మరిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ ఛైర్మన్ రాజేశ్వరరావు, మాజీ కౌన్సిలర్ విశ్వనాథ, నాయకులు ఆనంద్, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం




గూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : జిల్లా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ ఛైర్మన్ జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో మొదటి సమావేశం జరిగినది. సమావేశమునకు తిరుపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ హర్షవర్ధన రాజు పాల్గొని తిరుపతి జిల్లా ఎస్సీ ఎస్టీ సమస్యలపై సుదీర్ఘముగా చర్చించి పరిష్కార మార్గాలు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు ఆరవ పార్వతయ్య, సయ్యద్ తాజుద్దీన్,వై పెంచలయ్య పాల్గొని గూడూరు సూళ్లూరుపేట వెంకటగిరి నియోజకవర్గాలలో ఉన్న ఎస్సీ ఎస్టీ సమస్యలను కలెక్టర్‌కి దృష్టికి తీసుకుని వచ్చి వాటిని పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా, గూడూరు డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ గీతా కుమారి, సూళ్లూరుపేట ఆర్డీవో, నాయుడుపేట డిప్యూటీ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ చెంచు బాబు పాల్గొన్నారు. తిరుపతి జిల్లాలో ఉండే అధికారులు అందరూ పాల్గొన్నారు.

## దక్షిణ కైలాసంలో ఉట్టిపడుతున్న ఆధ్యాత్మికత...ఆకట్టుకుంటున్న అలంకరణలు

(శ్రీకాళహస్తి, ప్రభాతవార్త)





దక్షిణకైలాసంగా పేరుపొందిన శ్రీకాళహస్తి పట్టణంలో మహాశివరాత్రి ఉత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. ఆలయంలో విద్యుత్ దీపాలు ఆకట్టుకుం టున్నాయి. ప్రత్యేకంగా తెప్పించిన బెంగుళూరు పూలతో చేసిన అలంకరణలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. స్వామివారి గర్భాలయం, దక్షిణామూర్తి వద్ద అలంకరణ, ఆలయప్రధాన ద్వారం వద్ద ఉన్న ధ్వజస్తంభానికి పూలసొబగులు ఆకట్టుకోగా, నాలుగుమాడావీధుల్లో అరటితోరణాలతో చక్కగా ముస్తాబుచేశారు. ఇక భక్తకన్నప్పకొండ, నాలుగుమాడావీధుల్లో ఉన్న చలువపందిళ్ళు, నవయుగ రాజగోపురం ప్రాంతాల్లో నవభారత్‌యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఓంకారనాథ జెండాలు రెపరెపలాడుతూ శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు, పట్టణ ప్రజలకు ఆధ్యాత్మిక భావన పెంపొందిస్తున్నాయి.శివరాత్రి సందర్భంగా పట్టణంలో పండగ వాతావరణం చోటు చేసుకుంది. నాలుగు మాడావీధుల్లో విద్యుత్ దీపాల కాంతుల శోభాయమానంగా మారింది. ఇక నాలుగు కూడళ్ళలో పెళ్ళి పందిళ్ళు ప్రత్యేక ఆకర్షణగా ఉన్నాయి. శ్రీకాళహస్తిలో శివరాత్రికి ఇంటింటా పండగ వాతావరణం చోటు చేసుకుంది.

### స్వామి అమ్మవార్లకు చెన్నై వాసుల వస్త్రాలు



శ్రీకాళహస్తీశ్వరాలయంలో శువారం నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు కన్నప్ప ధ్వజారోహణంతో శ్రీకారం చుట్టారు.ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది స్వామి అమ్మవార్లకు 13రోజుల పాటు నిర్వహించు ఉత్సవాలకు ప్రతి రోజూ కొత్త వస్త్రాలను బహూకరించుటకు వస్త్రాలను చెన్నైకు చెందిన దొరైనాగరాజు అనే వ్యాపారవేత్త ముందుకు వచ్చారు. వారిని ఆలయ ఎఇఓ చొరవచూపి వారితో సంప్రదించారు. ఈ ఏడాది కూడా వారు ముందుకు వచ్చారు. వారికి ఆలయ సారధ్యంలో ఆలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు.స్వామి అమ్మ వార్లను దర్శించుకున్న దొరైనాగరాజు పట్టు వస్త్రాలను ఆలయ పరి పాలనా భవనం వద్ద ఇఓకు అందించారు.ఈ కార్యక్రమాల్లో ఇఓతో పాటు అలంకార గురుకుల్ సూరి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్.కృష్ణారెడ్డి, సిఎస్ఓ నాగభూషణంలు పాల్గొన్నారు.

## నాటు స్థావరాల పోలీసులు దాడి

**- 300 లీటర్ల ఊట ధ్వంసం-11 లీటర్ల నాటు సారా స్వాధీనం.**



వెదురుకుప్పం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : నాటు స్థావరాలపై ఎస్ఐ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో శుక్రవారం దాడులు నిర్వహించి మూడు వందల లీటర్ల ఊటను ధ్వంసం చేసి, 11 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆయన కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.... మండలంలోని పచ్చికాపల్లం పంచాయతీ పరిధిలోగల నక్కలాంపల్లె అటవీ ప్రాంతంలో నాటు సారా తయారు చేస్తున్నారని సమాచారం తెలిసి సిబ్బందితో దాడులు నిర్వహించిన్నట్లు చెప్పారు. ఈ క్రమంలో అటవీ ప్రాంతంలో సోదాలు నిర్వహించగా నాటు సారా తయారీకి అవసరమైన ఊటను లభించిందన్నారు. ఊటను ధ్వంసం చేసిన్నట్లు చెప్పారు. అలాగే 11 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని సీజ్ చేశామన్నారు. తయారీ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కళ్యాణ్, గవాస్కర్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్‌నగర్ కట్టడాల్లో గుర్తు తెలియని మృతదేహం

తొట్టంబేడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : శ్రీకాళహస్తికి సమీపంలోని రాజీవ్‌నగర్ ప్రధాన రోడ్డులో మసీదు పక్కనే ఉన్న ఓ భవనం నిర్మాణం జరుగుతోంది. ఇక్కడ ఇంటి నిర్మాణం కోసం ఇసుకను ఇంటిలోనే డంప్ చేసి ఉన్నారు. కొందరు ఇసుకాసురులు ఇక్కడి ఇసుకను తరలించేందుకు ప్రయత్నించగా గదిలో బయటపడిన మృతదేహం కాళ్ళు కానిపించడంతో పరారయ్యారు. ఎస్ఐ ఈశ్వరయ్య కథనం మేరకు మృతుని వయస్సు 35 సంవత్సరాలు ఉంటుందని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించామన్నారు. సంఘటనా స్థలాన్ని డిఎస్పీ నరసింహమూర్తి, సిఐ తిమ్మయ్య, ఎస్ఐ ఈశ్వరయ్య పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లుతెలిపారు.

## ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా... ప్రధాన కార్యదర్శిగా వాసునాయుడు



తొట్టంబేడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : ఉమ్మడి చిత్తూరు జిల్లా వైకాపా ప్రధాన కార్యదర్శిగా ఉన్నం వాసుదేవ నాయుడును నియమిస్తున్నట్లు వైకాపా అధినేత జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మాజీ మంత్రి రాష్ట్ర సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సూచనలతో ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శిగా వాసుదేవనాయుడు నియామకం జరిగింది. ఆయన మాట్లాడుతూ తనకు ఈ అవకాశం కల్పించిన ఉమ్మడి జిల్లా అధ్యక్షులు భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి ఎంపి గురుమూర్తి, మాజీ ఎంఎల్ఏ బియ్యపు మధుసూధన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి జిల్లా అంతా పర్యటించి జిల్లాలోని పార్టీ నాయకులను, కార్యకర్తలను వైఎస్ఆర్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ సిఎం జగన్ అభిమానులను ఏకతాటిపైకి తీసుకువచ్చి 2029లో పార్టీని అధికారంలోకి తీసుకురావడానికి కృషిచేసి జగనన్నను సిఎంగా గెలిపించుకుంటామని తెలిపారు.

## రమణమ్మ మృతికి నేదురుమల్లి సంతాపం

వాకాడు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : వాకాడు దళితవాడకు చెందిన ఇంగిలాల రమణమ్మ శుక్రవారం గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైఎస్ఆర్‌సిపి వెంకటగిరి నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డి అక్కడకు చేరుకుని మృతదేహానికి పూలపూల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుమారుడు, ఉపాధ్యాయుడు ఇంగిలా మస్తానయ్యను పరామర్శించారు. కుమారుడు మాజీ ఏఎంసి ఛైర్మన్ పాపారెడ్డి మనోజ్ కుమార్‌రెడ్డిని పరామర్శించారు.

## సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభం



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ధూర్జటి కళాప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయాధికారి బాపిరెడ్డి, నాయకులు జ్యోతి ప్రజ్వలనతో వేదికను ప్రారంభించారు. శాసనసభ్యుని మాతృమూర్తి బొజ్జల బృందమ్మ, డాక్టర్ గెరటారెడ్డి, విజయకుమార్, చెంచయ్య నాయుడు, మిన్నల్‌రవి, తదితరులు హాజరై సాంస్కృతిక కార్యక్రమాల వేదికను ప్రారంభించారు. మొదటి కార్యక్రమంగా ప్రముఖ జాతీయ అవార్డు గ్రహీత ఆశా బృందంచే కార్యక్రమాలను నిర్వహించారు.

## నిత్యాన్నదానాన్ని పరిశీలించిన బృందమ్మ



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా నిత్యం వేలాదిమందికి ఆకలితీర్చే నిత్యాన్నదాన పథకంలో భోజనాలను శుక్రవారం రాత్రి బొజ్జలబృందమ్మ పరిశీలించారు. తయారు చేయబడిన భోజనాలకు సంబంధించి ఇన్‌ఛార్జి నాగభూషణం నాయక్, సారధిలను అడిగి తెలుసు కున్నారు. ప్రతిరోజు సుమారు పదివేలమందికి భోజనాలు అందించడం జరుగుతుంది కాబట్టి జాగ్రత్తగా నాణ్యతగల భోజనాలను అందించాలని ఆమె సూచించారు. భక్తులతో కలసి భోజనాలను భోంచేశారు.

## ఐఐటిలో తిరుచ్చవ్-2025



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : తిరుపతి ఐఐటిలో శుక్రవారం మూడు రోజుల పాటు నిర్వహించే తిరుచ్చవ్‌లో ప్రముఖ సంగీత దర్శకులు తమన్ బృందంచే ప్రారంభించారు. అతిథులను ఐఐటి డైరెక్టర్ ప్రొఫెసర్ సత్య నారాయణ స్వాగతించారు. కార్యక్రమాల్లో భాగంగా ఐఐటి విద్యార్థులు రూపొందించిన రేస్కార్ కారును తమన్ ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులను ఆనందడోలికల్లో ముంచుతూ ఆకాష్, శిరీష,డిజె, శివంటెక్స్, డిజె మోహన్‌లు విద్యార్థులను ఆనందంలో ముంచెత్తారు. విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక ఆహ్లాదంగా అందించుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడుతాయన్నారు. ఐఐటి ఆవరణలో విద్యార్థుల సంబరాలు చోటుచేసుకున్నాయి.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

గూడూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : స్థానిక ఎస్.కే.ఆర్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శివప్రసాద్ మాట్లాడుతూ మాతృభాష శిశువు పెరుగుదలతో పాటు భావవ్యక్తీకరణకు, మానసిక వికాసానికి, దోహదపడుతుందన్నారు. ఈ సందర్భంగా మాతృభాష విశిష్టత గురించి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, డాక్టర్ కె. కోటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ పి. విజయ మహేష్, అధ్యాపకులు శ్రీధర్ శర్మ, డాక్టర్ సురేంద్ర, రవి రాజు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శైలజ, లక్ష్మి హిమబిందు, కిరణ్మయి, కృపా కరుణ వాణి, ఎన్సిసి ప్రోగ్రాం ఆఫీసర్ మైమూన్, ఇతర అధ్యాపక ఆధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అలా తవ్వేశారు...ఏమి స్వామీ!

**- ఉన్న డ్రైనేజీని తవ్వేసిన వైనం-బీరనకుప్పంలో తెదేపా నేత నిర్వాకం**



శాంతిపురం, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : అవగాహన లోపమో, అత్యుత్సాహమో తెలియదు గానీ, ఓ అధికార పార్టీ నేత ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మించిన డ్రైనేజీని తవ్వేసిన సంఘటన మండలంలోని కడపల్లి పంచాయతీ బీరన కుప్పంలో చోటు చేసుకుంది. గ్రామంలో మంచి నీటి సమస్య పరిష్కారంకోసం నూతన బోరును డ్రిల్ చేశారు. అక్కడనుంచి పైపులైను ద్వారా ప్రజలకు నీరు అందించాల్సి ఉంది. అయితే గ్రామానికి చెందిన ఓ అధికార పార్టీ నేత అత్యుత్సాహంతో రోడ్డు పక్కన దాదాపు 25లక్షలతో నిర్మించిన సిమెంట్ డ్రైనేజీని తవ్వేసి అక్కడ పైప్‌లైన్ వేసేందుకు యత్నించాడు. ఈ విషయంగా చర్చ జరగడంతో అర్థాంతరంగా పనులు ఆపేశారు. దీంతో అటు పైపులైను పూర్తికాక ఇటు డ్రైనేజ్ కాలువ లేకపోయింది. ఈ విషయంగా ఎంపిడిఓ ప్రేమ్‌రాజ్‌కుమార్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. పంచాయతీ కార్యదర్శిని గ్రామానికి వెళ్లి పరిశీలించాలని ఆదేశించామన్నారు.


**నోటీసు**

ఇందుమూలంగా తెలియజేయడం ఏమనగా, చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం, వెదురుకుప్పం గ్రామంలో మంచాలమ్మ దేవాలయం కలదు.సదరు దేవాలయమును దేవాదాయశాఖ సెక్షన్ 43 ప్రకారం రిజిస్టర్ చేయదలచాము. ఇందుకు ఏదైనా అభ్యంతరాలు ఉన్న ఎడల సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ, చిత్తూరు వారి కార్యాలయంలో 15 రోజుల లోపు తెలియజేయగలరు.

ఇట్లు : ఆలయ కమిటీ, వెదురుకుప్పం


## రహదారి భద్రతా నియమాలు పాటించాలి : ఎస్ఐ

వెంకటగిరి, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త : హెల్మెట్ ధరించడం రోడ్డు భద్రత నియమాలు పాటించడం వాహనదారులకే కాకుండా వారి కుటుంబ సభ్యుల రక్షణకు సోపానం లాంటిదని బాలాయపల్లి ఎస్ఐ కె.గోపి అన్నారు. జయంపు క్రాస్ రోడ్డు సెంటర్‌లో శుక్రవారం వాహన దారులకు రోడ్డు భద్రతా నియమాలపై మద్యం తాగి వాహనాలు నడపడంపై అవగాహన కల్పించారు.